

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

మంగళవారం 27 జనవరి 2026 పేజీలు 8


# మువ్వన్నెల సంబురం

- రూ. 552 కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం
- టూరీజం హబ్‌గా పిల్లలమర్రి
- మున్సిపల్ కార్పోరేషన్ అభివృద్ధికి భారీగా నిధులు
- కలెక్టర్ విజయేంద్ర బోయి



**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్యన్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఆమె జాతీయ జెండా ఆవిష్కరించారు. పోలీస్‌ల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రసంగిస్తు రూ. 552 కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. మొత్తం 11 వేల 35 ఇండ్లు మంజూరైయ్యాయి అని పనులు ప్రగతిలో ఉన్నాయి అని అన్నారు. ఎంతో చరిత్ర గల చారిత్రాత్మక ప్రదేశం పిల్లలమర్రి అభివృద్ధికి కృషి చేస్తామని, 5 కోట్ల రూపాయలతో టూరిజం హబ్‌గా మారుస్తామని అన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ కార్పోరేషన్‌గా అవతరించిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఇక్కడి కార్పోరేషన్ అభివృద్ధి కోసం భారీగా నిధులు మంజూరైయ్యాయి అని తెలిపారు. కార్పోరేషన్ పరిధిలో రూ. 221 కోట్లతో నీటి సరఫరా, రూ. 603 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 11 కోట్ల 20 వేలు గ్రామ పంచాయితిల అభివృద్ధి కోసం ఖర్చు చేస్తామన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అన్నారు. వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ద్వారా జిల్లాలో రైతు సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ సారి యాసంగిలో లక్షా ముప్పై



మిగతా 2లో

- ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, వైద్యం
- కలెక్టర్ ఆదర్శ్ సురభి
- జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ ఆవరణలో ఘనంగా వేడుకలు
- ఎస్పీ సునీత రెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డితో కలిసి జాతీయ పతాకం ఆవిష్కరణ




**సూర్య, వనపర్తి ప్రతినిధి :** సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాకుండా.. ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్య, వైద్యం అందించి వారి ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం, పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి, వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతిపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లాలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటినుండి ఇప్పటి వరకు దాదాపు 2 కోట్ల 97 లక్షల మంది మహిళలు ప్రయాణించి 126 కోట్ల 34 లక్షల లబ్ది పొందడం జరిగిందని, కేవలం రూ.500లకే వంటగ్యాస్ అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద 85,237 మందికి లబ్ధి చేకూరుతోందన్నారు. మహిళా సమాఖ్యల ద్వారా 10 ఆర్.టి.సి బస్సులను కొనుగోలు

మిగతా 2లో





# టికెట్ల కేటాయింపుపై.. పెదవి విప్పని నేతలు




- సర్వేల పేరిట ఊరింపు
- నోటిఫికేషన్ వేల అయినా బయటపడని అభ్యర్థుల పేర్లు
- ఎదురుచూపులతో విసిగిపోతున్న ఆశావాహులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సూర్యన్యూస్:** మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఈనెల 27 మంగళవారం రోజు విడుదల కానున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రధాన రాజకీయ పక్షాలైన కాంగ్రెస్ బిఆర్ఎస్ లో అభ్యర్థుల ఎంపికలో తల మునక లయ్యారు. ఒకవైపు ఆయా వార్డులలో పోటీ చేసేందుకు ఆశావహులు తమ తమ ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు ఒకవైపు వార్డులలో ఓటర్లను తమ మద్దతుదారులను కలుస్తూ ఈసారి తానే కౌన్సిలర్గా బరిలో ఉంటానని మద్దతు ఇవ్వాలంటూ ఇంటింటి ప్రచారం కొనసాగిస్తున్నారు. మరోవైపు పార్టీ టికెట్ల కోసం నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఒక్కోవార్డులో ఆశావాహుల సంఖ్య అధికంగానే ఉంది. ముఖ్యంగా అధికారం కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపేందుకు వివిధ పార్టీల ఆశవాహులు ఇండిపెండెంట్లు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే నేతలు మాత్రం టికెట్ నీదేనంటూ ఎవ్వరికి హామీ ఇస్తున్న దాఖలాలు లేవు .అందరికీ చూద్దాం మీ ప్రయత్నాలు మీరు చేసుకోండి అనీ ఉచిత సలహా ఇచ్చి సైలెంట్‌గా ఉండిపోతున్నారు. సర్వేల పేరుతో నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో ప్రధాన రాజకీయపక్షాలైన కాంగ్రెస్ బిఆర్ఎస్‌లు తీవ్రంగా పోటీపడుతుండగా బిజెపి, బహుజన సమాజ్, కమ్యూనిస్టు పార్టీ ఇతర పార్టీలు ఉనికిని చాటుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఆశావాహులు కాంగ్రెస్, టిఆర్ఎస్ నేతల చుట్టూ టికెట్ కోసం పైరవీలు చేస్తుండగా సదరు నేతలు మాత్రం సర్వేలపైనే ఆధారపడి ప్రధానంగా టికెట్ల కేటాయింపు పై దృష్టి సాధించినట్లు తెలుస్తుంది. ఆయా పార్టీల అధిష్టానాలతో పాటు పార్టీపరంగా వ్యక్తిగతంగా

మిగతా 2లో

# రాజ్యాంగ విలువలే దేశానికి ప్రాణం

- మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు



**పెద్దకొత్తపల్లి /కొల్లాపూర్. సూర్య న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు మంత్రి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు చేసిన అపార త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం. వారి ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించినట్టవుతుంది అని అన్నారు.భారత రాజ్యాంగం మన ప్రజాస్వామ్యానికి బలమైన పునాది. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
27 జనవరి 2026

## టికెట్ల కేటాయింపుపై పెదవి విప్పని నేతలు

(మొదటిపేజీ తరువాయి)

నేతలు సర్వేలు చేస్తున్నారు. తమ తమ పార్టీలోని ఆశావాహులతో పాటు ఇతర పార్టీలో ఉండే బలమైన అభ్యర్థుల పై కూడా సర్వేలు చేయిస్తున్నట్లు తెలిసింది. గెలుపే లక్ష్యంగా తమతర భేదం లేకుండా పార్టీ ఏదైనా గెలుపు గుర్రాలే లక్ష్యంగా టికెట్ల కేటాయింపుకి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తుంది. నోటిఫికేషన్ ముందు ఒకవేళ అభ్యర్థులను ప్రకటిస్తే టిక్కెట్ రానివారు అసంతృప్తితో విపక్ష పార్టీలోకి వెళ్లే అవకాశం ఉండడంతో నేతలు చివరి క్షణం దాకా అభ్యర్థుల ఎంపికఅంశాన్ని సస్పెన్స్‌లో వస్తున్నట్లు తెలుస్తుంది. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 24 వార్డులు ఉండగా బిఆర్ఎస్ పార్టీకి సంబంధించి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అభ్యర్థుల ఎంపికలో అడుగు ముందుకు వేస్తున్నట్లు కూడా తెలుస్తుంది. కొద్దిమంది అభ్యర్థులకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించిన వెంటనే అందులో టికెట్లు రాని వారికి అవకాశం కల్పిస్తూ విజయ అవకాశాలు పెంపొందించుకునేందుకు కూడా ప్రయత్నిస్తున్న తెలుస్తుంది. ఇక కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల ఎంపిక సీనియర్ రాజకీయనేత ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి భుజాలపై వేసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది సర్వేలు, వ్యక్తిగత అనుభవాలను జోడించి ఈ ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించే వారికే నిర్మొహమాటంగా టికెట్లు కేటాయించాలన్న ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తుంది. అయితే చాలాకాలంగా తమ పార్టీలో ఉండి టికెట్లు రాని వారు నిరత్సాహపడకుండా వారికి ప్రత్యామ్నాయ ఆశలు చూపిస్తూ ప్రచారంలో భాగస్వామ్యం చేసే ప్రణాళికలు కూడా కాంగ్రెస్ పార్టీ వ్యూహారచన చేస్తున్నట్లు తెలుస్తుంది.

**చైర్మన్ అభ్యర్థులు ఎవరట? :** టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో నుండి చైర్మన్ అభ్యర్థులు ఎవరన్న విషయాన్ని నేతలు గుంబనంగా ఉంచుతున్నట్లు తెలుస్తుంది ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా చైర్మన్ పదవి సంబంధించి హామీ ఇవ్వనట్లు తెలుస్తుంది. చైర్మన్ అభ్యర్థులుగా ఏ ఒక్కరిని ప్రకటించిన అది వివాదాలకు దారి తీయడంతో పాటు సదర్ అభ్యర్థినీ టార్గెట్ చేస్తూ ఓడించేందుకు విపక్షం ప్రయత్నిస్తుందని, వెన్నుపోట్లకు అవకాశం ఉంటుందన్న భయం కూడా నేతలను వెంటాడుతుండడంతో చైర్మన్ హామీ ఎవరికి ఇవ్వకుండా ముందు గెలిచి రండి ఆ తర్వాత చూద్దాం అంటూ సమాధానం ఇస్తున్నట్లు తెలుస్తుంది.

## సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ ను సన్మానించిన సత్య శోధక్ సమత సమాజ్ సంఘం



**గోపాలపేట సూర్య:** గోపాల్పేట సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ ను సోమవారం సత్య శోధక్ సమతా సమాజ్ సంఘం సభ్యులు శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా కర్రోళ్ల స్వప్న మాట్లాడుతూ సత్య శోధక్ సమత సమాజ్ సంఘాన్ని విస్తృత పరచడంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ టీం సభ్యులు శీను మద్దిలేటి కురుమూర్తి ప్రశాంత్ తదితరులున్నారు.

## ప్రశంస పత్రం అందుకున్న తహసీల్దార్, ఆర్ఐ



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సిక్త పట్నాయక్, జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌ల చేతుల మీదుగా దామర గిద్ద మండల తహసీల్దార్ తిరుపతయ్య, ఆర్ బాలరాజు లు ప్రశంసా పత్రం అందుకున్నారు.

## ఉత్తమ అవార్డులను అందుకున్న మండల అధికారులు





**చిన్నచింతకుంట, సూర్యన్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ అవార్డులకు చిన్నచింతకుంట మండలంలోని వివిధ శాఖల అధికారులు ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధులను సక్రమంగా అమలు చేసినందుకుగాను ఆయా శాఖల అధికారులకు ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. మండల తహసీల్దార్ కె.ఎల్లన్న, ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు, ఏపీవో నవీన్ కుమార్, ఎస్సీ సంక్షేమ హాస్టల్ వార్డెన్ విజయ్ కుమార్ మండల సర్వేయర్ నరేందర్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్‌లు ఉత్తమ అవార్డులకు ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. అవార్డులు అందజేసిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలిపారు. గత సంవత్సరం తహసీల్దార్ ఎల్లన్నకు ఉత్తమ అవార్డును అందుకోవడం తోపాటు రెండవసారి కూడా ఉత్తమ అవార్డు ఎంపిక కావడంపై రెవెన్యూ అధికారులు డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్ సీనియర్ అసిస్టెంట్ క్రాంతి కుమార్ గౌడ్ మండల గిర్దవర్ లు తిరుపతి అహ్మద్ అమేర్ జిపిఓలు శాలువ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఉత్తమ అవార్డులకు ఎంపికైన అధికారులను మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

## మువ్వన్నెల సంబురం

(మొదటిపేజీ తరువాయి)

**మహబూబ్‌నగర్** నాలుగు వేల ఎకరాలు సాగయింది. రైతుభరోసా క్రింద వానాకాలం సీజనులో రెండు లక్షల పద్నాలుగు వేల మంది రైతులకు 243 కోట్ల రూపాయలు, రైతు బీమా క్రింద 283 మంది రైతుల నామినీ ఖాతాల లో 14 కోట్ల రూపాయలు జమ చేశాం అని తెలిపారు. పౌరసరఫరాల శాఖ ద్వారా జిల్లాలో 2,75,825 కార్డులకు దాదాపు 6 వేల మెట్రిక్ టన్నుల బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో 35,950 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు 70,602 కార్డులలో 1,46,979 కుటుంబ సభ్యులను చేర్చడం జరిగింది. గత వానాకాలంలో 195 కేంద్రాల ద్వారా లక్షా నలభై మూడు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 343 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశాం. సన్నధాన్యానికి 34 కోట్ల రూపాయలు బోనస్ చెల్లింపు చేశాం అన్నారు. మహాలక్ష్మి పథకం కింద లక్షా రెండు వేల మంది 6లక్షల గ్యాస్ సిలిండర్లు వినియోగించుకుని, 19 కోట్ల సబ్సిడీ పొందారు. విద్యుత్ శాఖ గృహజ్యోతి కార్యక్రమం కింద 1,34,569 జీరో బిల్లులు జారీ చేయడం జరిగింది. ప్రభుత్వం 74 కోట్ల రూపాయల సబ్సిడీ అందజేసింది. మహాలక్ష్మి పథకం క్రింద 2కోట్ల 94 లక్షల మంది మహిళలు ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగం చుకుని 140 కోట్ల లబ్ధి పొందారు. రహదారులు మరియు భవనాల శాఖ క్రింద 81 కోట్ల రూపాయలతో జిల్లా కేంద్రంలో కోర్టు సముదాయాల నిర్మాణం, 110 కోట్ల రూపాయలతో శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయం ఎలివేటెడ్ కారిడార్?తో ఘాట్ రోడ్డు, ఇతర పనులు పురోగతిలో ఉన్నాయి. కళ్యాణ లక్ష్మి మరియు షాదీముబారక్ కింద 43 వేల మందికి 397 కోట్లు ఆర్థిక సహాయం అందించాం అన్నారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషన్‌హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో ముఖ్యమంత్రి 200 కోట్లతోయంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకి, 20.50 కోట్లతో కళాశాల అదనపుతరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నీటి సరఫరా మెరుగుదల కోసం జడ్చర్ల మున్సిపాలిటీకి 47 కోట్ల రూపాయలు, భూత్పూర్ మున్సిపాలిటీకి 17 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. జడ్చర్ల, భూత్పూర్, దేవరకద్ర మున్సిపాలిటీలకి పార్కులు, ఇతర సౌకర్యాల కోసం కూడా నిధులు మంజూరయ్యాయి.

**ఆకట్టుకున్న శకటాలు** పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలను ప్రతిబింబించే విధంగా ఈ శకటాలను రూపొందించారు. ఈ శకటాల ప్రదర్శనలో వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, పురపాలక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, మహిళా శిశుసంక్షేమ శాఖ, అటవీ శాఖలు పాల్గొని తమ శాఖల పనితీరును వినూత్నంగా ప్రదర్శించాయి. రంగురంగుల అలంకరణలు, సందేశాత్మక నమూనాలు, సృజనాత్మక ఆవిష్కరణలతో శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శకటాల ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శాఖలకు బహుమతులు ప్రకటించారు. ఇందులో పురపాలక శాఖ శకటానికి ప్రథమ బహుమతి లభించగా, వైద్య ఆరోగ్య శాఖ శకటానికి ద్వితీయ బహుమతి అందింది. అగ్నిమాపక శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. ఆయా సంబంధించిన శాఖ అధిపతులు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు. ఈ శకటాల ప్రదర్శన ద్వారా ప్రభుత్వ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెరిగిందని, గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రత్యేక శోభ చేకూరిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## రాజ్యాంగ విలువలే దేశానికి ప్రాణం

(మొదటిపేజీ తరువాయి)

అనే విలువలు రాజ్యాంగంలో నిక్షిప్తమై ఉన్నాయి. వాటిని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు.దేశాభివృద్ధి ప్రభుత్వాలతో మాత్రమే సాధ్యం కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## మువ్వన్నెల సంబురం

(మొదటిపేజీ తరువాయి)

చేయడం జరిగిందని, వీటి ద్వారా ప్రతి మండల మహిళా సమాఖ్యకు నెలకు దాదాపుగా రూ.69 వేల చొప్పున మొత్తం 6 లక్షల 94 వేల రూపాయలు ఆదాయం వారికి లభిస్తుందన్నారు.

**వైద్య రంగంలో సేవలు:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు పెరగడం జరిగిందని, తద్వారా ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రిలో పట్లనమ్మకం ఏర్పడుతోందన్నారు. వనపర్తి జిల్లాలో హాస్పిటల్ నిర్మాణం కొరకు రూ.203 కోట్ల 95 లక్షలు మరియు 11 కోట్ల 20 లక్షల రూపాయల అంచనాతో పెబ్బేర్ లో 50 పడకల జఆఆ నిర్మాణం కొరకు రాష్ట్ర ముఖ్య మంత్రి శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇట్టి పనులు వేగంగా ముందుకు వెళుతున్నాయన్నారు. "రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం" ద్వారా రూ.10లక్షల వరకు ఉచితవైద్యం పొందేలా పథకాన్ని ప్రారంభించామని, ఈ పథకం వల్ల వనపర్తి జిల్లాలో 22,051 మంది ఉచిత వైద్య చికిత్సలు అందించడం వలన 57 కోట్ల 37 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

**విద్యారంగంలో:** సమాజంలో పుట్టిన ప్రతి బిడ్డ ప్రభుత్వ పరంగా ప్రపంచంతో పోటీపడే స్థాయిలో ఎదగాలనే ఉద్దేశంతో ప్రతి నియోజికవర్గానికి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేయడంలో భాగంగా మన జిల్లాలో రూ.200 కోట్ల అంచనాలతో ఒక స్కూల్ మంజూరు అయిందని, అదేవిధంగా, జిల్లా పరిషత్ హై స్కూల్ (డీఈఎం) వనపర్తి మరియు జూనియర్ కళాశాలలకు సరి కొత్త భవనాల కోసం రూ.47 కోట్ల 50లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇట్టి పనులు వేగంగా ముందుకు వెళుతున్నాయన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహాలు మరియు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ల నిర్మాణం కొరకు రూ.13 కోట్ల 50 లక్షలు నిధులు మంజూరు అయ్యాయ్యని తెలిపారు.

**రైతురుణ మాఫీ :** ఇప్పటివరకు జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 60,545 మంది రైతులకు రూ.480 కోట్ల 91 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతులకు భీమా కల్పించాలనే ఉద్దేశముతో 18 నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన రైతులు మరణిస్తే వారి వారసులకు రైతు భీమా పథకం క్రింద రూ.5లక్షలు అందచేయడం జరుగుతుందని, ఇప్పటివరకు 245మంది రైతులకు, 12కోట్ల 25లక్షలు వారి నామిని ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు.జిల్లాలో వానాకాలం 2025 సీజన్ కు గాను 1 లక్ష 75 వేల మంది రైతులకు ఎకరాకి 6 వేల చొప్పున రూ.205 కోట్ల 93 లక్షలు వారి ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. వానాకాలం 2025–26 సీజనులో జిల్లాలో 30 వేల మంది రైతులకు రూ. 76 కోట్ల 18 లక్షల బోనస్ చెల్లించడం జరిగిందన్నారు.

**6,047 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు :** మన జిల్లాలో 6,047 గృహాలను మంజూరు చేయడం జరిగిందని,దీంట్లో 73%గృహాలనిర్మాణం ప్రారంభించగా ఇప్పటివరకు 51 గృహాలు నిర్మాణ పనులు పూర్తయ్యాయి.ఈ పథకం కింద జిల్లాలో రూ.81 కోట్ల 71 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు :** గణతంత్ర వేడుకల్లో భాగంగా ఏర్పాటుచేసిన వివిధ పాఠశాలల విద్యార్థుల దేశభక్తి నృత్య సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాలను ముఖ్య అతిథులు సందర్శించి ప్రశంసించారు. ప్రభుత్వ విధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు శాసనసభ్యుల ద్వారా ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మెప్మా సంఘాలకు రూ. 23.14 కోట్ల బ్యాంక్ లింకేజ్ చెక్కును అందజేసారు. జిల్లాలోని టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను అందజేయడం జరిగింది.అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ లో భాగంగా ఐదు మూడు చక్రాల స్కూటీలు, నాలుగు లాప్టాప్ లు, రెండు 5జి స్మార్ట్ ఫోన్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డిఎస్పీ. వెంకటేశ్వర్ రావు,ఆర్డీఓ సుబ్రమణ్యం,మార్కెట్ చైర్మెన్. శ్రీనివాస్ గౌడ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఎగరవేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత





**పాలమూరు సూర్య న్యూస్:** లీగల్ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత జిల్లా కోర్టు భవనంపై జాతీయ జెండాను ఎగరవేశారు అంతకుముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం మహాత్మా గాంధీ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయశాఖ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి వివిధ వేషధారణలతో జాతీయ సమైక్యతను పెంపొందించే విధంగా చేపట్టినటువంటి కార్యక్రమాలు అందరినీ అలరించాయి. న్యాయవాదుల సంఘ భవనం పై రెపరెపలాడిన జాతీయ జెండా గణతంత్ర దినోత్సవ సందర్భంగా న్యాయవాదుల సంఘ భవనం పై సంఘం అధ్యక్షుడు ఏ అనంతరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు మహనీయులు తీసుకువచ్చిన స్వాతంత్రాన్ని గణతంత్రంగా మార్చుకొని చేస్తున్నటువంటి ఈ కార్యక్రమం జాతీయతను తెలియజేస్తుందని చెప్పారు ఈ సందర్భంగా స్వదేశీ వస్తువులను మరియు ప్లాస్టిక్ ను వాడని న్యాయవాదులకు ఆయన నగదు బహుమతులను ప్రకటించారు ఆ బహుమతులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలతతో రెండవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి మరియు కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి అందజేశారు మొదటి బహుమతిగా 50,000 రెండో బహుమతిగా 30000 మూడో బహుమతిగా 20000 ఆయన అందజేశారు ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులతో పాటు న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు ఉపాధ్యక్షుడు వెంకటయ్య పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**కల్వకుర్తి సూర్యన్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కల్వకుర్తి పట్టణంతోపాటు గ్రామ పంచాయతీలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీల వద్ద అధికారులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొని జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను మరువద్దని, వారి స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగానే పాలన సాగిస్తూ ప్రజలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని ఉన్నారు. అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు, ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ మోదుగు పూర్ణ జనార్దన్ రెడ్డి, తహసిల్దార్ కార్యాలయం వద్దతహసిల్దార్ ఇబ్రహీం, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సూపరిండెంట్ డాక్టర్ శివరాం, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకట్ రాములు, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద పిఆర్ డి ఈ బసవలింగం, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ శంకర్ నాయక్, వాసవి క్లబ్ భవనం వద్ద ప్రముఖ వ్యాపారవేత్త జూలూరు రమేష్ బాబు, వృద్ధాశ్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు వెంకటయ్యతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాల ఆవిష్కరించి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అదేవిధంగా ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రైవేట్ కార్యాలయం వద్ద వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన రహదారుల వెంట ఆయా పాఠశాలల విద్యార్థుల నిర్వహించిన ప్రభాతభేరి చూపరులను ఎంతో





ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీసింగ్, నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్, రమ కాంత్ రెడ్డి, మల్లెపల్లి జగన్, కొండల్, మసూద్, రామ్ రెడ్డి, శేఖర్, వర్కాల భాస్కర్, సంతు యాదవ్, జమ్మల శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, రేష్మ బేగం, షాహేనా బేగం, లక్ష్మీ, వెంకటేష్, సురేష్, భాస్కర్ తదితరులు ఉన్నారు. విద్యుత్ అనేది కేవలం వెలుగు మాత్రమే కాదు, అది ఆర్థిక పురోగతికి ఆధామన్నారు. ఈ లైన్ ద్వారా ఈ ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలు లేదా ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందన్నారు. నా సంకల్పం ఎన్నికల సమయంలో నేను ఇచ్చిన మాట ప్రకారం, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నానని వెల్లడించారు. నిధుల కేటాయింపులో గానీ, పనులు పూర్తి చేయడంలో గానీ రాజీ పడకుండా, అధికారుల సహకారంతో ఈ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామన్నారు.ముఖ్యంగా విద్యుత్ శాఖ అధికారులను, ఈ పనుల్లో పాలుపంచుకున్న సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి అభివృద్ధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వల్లభాపూర్ గ్రామ సర్పంచ్ సుమతి మహిపాల్ రెడ్డి,బాకారం సర్పంచ్ విష్ణు, కొత్తకుంటపల్లి సర్పంచ్ జ్ఞానేశ్వర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య,మాజీ ఎంపీటీసీ సుధీర్ గౌడ్, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నల్లగొండ శీను, రవి రాజల్ యాదవ్, బారి, మల్లేష్, లింగస్వామి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలే దేశానికి పునాది: బీజేపీ నేతల పిలుపు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి తిరుమల్ యాదవ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిన గొప్ప గ్రంథమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరుల త్యాగాల ఫలితంగానే నేడు మనకు ప్రజాస్వామ్యం లభించిందని అన్నారు. మండల అధ్యక్షుడు పరుశురాముడు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ప్రతి భారతీయుడిలో దేశభక్తిని పెంపొందించే మహత్తర పర్వదినమని అన్నారు. ఈ వేడుకల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశం పట్ల సేవాభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా రమేష్ నాయక్



**ఊర్కొండ, సూర్యన్యూస్:** మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా గుండ్లగుంట పల్లి సర్పంచ్ జర్పులావత్ రమేష్ నాయక్ ను సోమవారం మండలంలోని పలు గ్రామాల సర్పంచులు మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షులుగా ఎన్నికైన రమేష్ నాయక్ ను సర్పంచులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని పలు సమస్యలపై జనహృదయనేత అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రుక్మారెడ్డి గుడిగానిపల్లి, రేణమ్మ తిరుపతయ్య తిమ్మన్నపల్లి, సోనీ నరసింహ జగబోయిన్ పల్లి, అంజమ్మ హనుమంతు బాల్యలోక్య తండా, శైలజ శ్రీశైలం నర్సంపల్లి, మహేష్ రాచాల పల్లి, బంగారు రేవల్లి, అలివేలు ఆంజనేయులు రాంరెడ్డిపల్లి, తిరుపతమ్మ శివయ్య బొమ్మరాసిపల్లి, మ్యకల మంజుల శ్రీనివాసులు ఊర్కొండ, శేఖర్ యాదవ్ జకినాలపల్లి పాల్గొన్నారు.

## సేవాలాల్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన సర్పంచ్



**కోయిలకొండ సూర్యన్యూస్:** మండ లంలో ఉన్న రామన్నపల్లి తాండ గ్రామపంచాయతీలోని గిరిజన ఆరాధ్య దేవుడు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ విగ్రహ ఏర్పాటు కు సర్పంచ్ వాసు రాథోడ్ భూమి పూజ చేశారు. ఫిబ్రవరిలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా విగ్రహ ప్రతిష్టాపన చేసి ఆవిష్కరించడం జరుగు తుందని తెలియజేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న గిరిజన ప్రజా ప్రతినిధులు, గిరిజన నాయకులు, హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రవి నాయక్ ,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర్ల హక్కులకై కృషి చేయాలి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** వడ్డెరుల హక్కులకై కృషి చేయాలని వడ్డెర జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాదులోని జాతీయ వడ్డెర భవనంలో నవాబుపేట మండల అధ్యక్షుడిగా విడగొట్టి నరేష్,ఉపాధ్యక్షుడిగా ఇరుగదిండ్ల వెంకటేష్, జనరల్ సెక్రెటరీగా సంపంగి రమేష్,కోశాధికారిగా విడగొట్టి నర్సింలు, కార్యదర్శిగా సంపంగి రాజులను నియమిస్తూ నియామక పత్రాలను అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడిన వడ్డెర సామాజిక వర్గ సంక్షేమానికి, అభివృద్ధికి నాయకులు నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు.

## గ్రామ సంక్షేమానికి ప్రాధాన్యం సర్పంచ్ తోకల రాజేశ్వరి విష్ణువర్ధన్ యాదవ్





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని చిన్న కొత్తపల్లి గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద, గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ తోకల రాజేశ్వరి విష్ణువర్ధన్ యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్ రాజేశ్వరి విష్ణువర్ధన్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు. నేటి నుంచే చిన్నకొత్తపల్లి, జగన్నథపూర్ గ్రామాల పాఠశాల విద్యార్థులకు ఉచిత ఫిల్టర్ వాటర్ సదుపాయం కల్పిస్తున్నామని ప్రకటించారు. గ్రామంలో పుట్టే ప్రతి ఆడబిడ్డకు రూ.3,000, మగబిడ్డకు రూ.2,000 ఆర్థిక సహాయం అందిస్తామని వెల్లడించారు.గ్రామంలో జరిగే శుభ, అశుభ కార్యక్రమాలకు ఉచితంగా ఫిల్టర్ వాటర్ అందించే ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మంగళగిరి భారతమ్మ సత్యం మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్?తో కలిసి సమన్వయంతో పనిచేస్తామని అన్నారు. తాగునీరు, విద్య, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్నకొత్తపల్లి, జగన్నథపూర్ పాఠశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సర్పంచ్, ఉపసర్పంచ్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి ఎర్రయ్య, ఉపాధ్యాయులు, నాయకులు మాజీ ఎంపీటీసీ వెనపల్లి సుజీవన్ రావు, మాజీ ఉపసర్పంచ్ యాటగిరి రాజమౌళి, భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు మంగళగిరి సత్యం, మాజీ వార్డు మెంబర్లు విష్ణు, విష్ణు నాయకులు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కనుల పండుగగా పాలెం వెంకన్న రథోత్సవం (తేరు)

### - స్వామివారికి తులాభారంతో ముడుపులు, ప్రత్యేక హోమ పూజలు

**బిజినేపల్లి సూర్యన్యూస్:** మండల పరిధిలోని పాలెం గ్రామంలో వెలిసిన శ్రీ అల్మేరల్ మంగ సమేత వెంకటేశ్వర స్వామి (పాలెం వెంకన్న స్వామి) బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథసప్తమి సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి, సోమవారం తెల్లవారుజామున రథోత్సవం (తేరు) ఉత్సవమూర్తులతో దేవాలయ ప్రాంగణం నుండి పాలెం ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో పాలెం గ్రామస్తులు మరియు వివిధ ప్రాంతాలు నుండి వచ్చిన భక్తులచే నిర్వహించారు. వేలాదిగా వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి ముడుపులు చెల్లించుటకు భక్తులు తులాభారం లోపాల్గొన్నారు. స్వామివారిని కీర్తిస్తూ ప్రత్యేక భజనలు చేశారు. ఆలయఆవరణలో వేద మూర్తులైన బ్రాహ్మణులు హోమ పూజలు నిర్వహించారు. స్వామివారిని ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులందరికీ అన్న





ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, కార్య నిర్వహణ అధికారి సిహెచ్ రంగారావు, ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజాచార్యులు, గ్రామ సర్పంచ్ బోనాసి రామకృష్ణ, మాజీ మండలాధ్యక్షులు పి. శ్రీనివాస్ గౌడ్,పాలెం ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది,ఆలయ సిబ్బంది, ఆలయ అర్చకులు, లేదా ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు మహిళలు వేలాదిగా పాల్గొన్నారు.

## నూతన అంగన్వాడి భవనానికి శంకుస్థాపన పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనరెడ్డి



**సూర్య, వనపర్తి ప్రతినిధి** :వనపర్తి మండలం మెంటే పల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు. తూడి మేఘారెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, డిసీసీ అధ్యక్షులు శివసేన రెడ్డిలు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన వారికి గ్రామస్తులు డప్పు వాయిద్యాలతో బాణాసంచా కాల్చి ఘనంగా స్వాగతం పలికారు.అన్ని విధాల గ్రామ అభివృద్ధి సాధించేలా ఇటీవల ఎన్నికైన సర్పంచ్ లు పనిచేయాలని వారన్నారు.గ్రామాభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారా లభించాలని ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ప్రతి సమస్య వాళ్ళ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని వారు సర్పంచ్ రాములు కు సూచించారు.కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, మండలాధ్యక్షుడు రవి కిరణ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మార్కెట్ మాజీఅధ్యక్షులు ఎత్తం రవి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో పాఠశాలకు బుక్ షెల్ఫ్ బహుకరణ



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల పరిధిలోని చంద్రబండ తాండ ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గ్రామస్తులంతా పాల్గొని ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి మేకల మహేష్ పాఠశాలకు బుక్ షెల్ఫ్‌ను బహుకరించారు. గ్రామ సర్పంచ్ చిట్టి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ శంకర్ నాయక్ రిబ్బన్ కట్ చేసి బుక్ షెల్ఫ్?ను ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. మల్లయ్య మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో గ్రామస్తులు పాఠశాల అభివృద్ధికి మరింత సహాయ సహకారాలు అందించాలని కోరారు. సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం పంచాయతీ తరపున పూర్తిస్థాయిలో కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. పాఠశాల సిబ్బంది, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు





**సూర్య, వనపర్తి ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో సోమవారం గణతంత్ర దినోత్సవాల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్. ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే. మేఘా రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిల చేతుల మీదుగా కేటగిరీల వారీగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

## ఉత్తమ సేవా అవార్డు : వ్యవసాయ అధికారి సి.హెచ్.రాజు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్ :** నాగర్ కర్నూల్ మండల వ్యవసాయ అధికారి సి. హెచ్. రాజుకు వ్యవసాయ శాఖ నాగర్ కర్నూల్ జిల్లాలో ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఎంపికయ్యారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ప్రశంసా పత్రం అందుకున్నారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రభుత్వ వ్యవసాయ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో సి. హెచ్. రాజు విశేషంగా కృషిచేసినందుకు ఈ గౌరవం దక్కినట్లు అధికారులు తెలిపారు. ఆధునిక సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించడం, పంట ఉత్పాదకత పెంపుదలలో ఆయన చేసిన సేవలు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, డీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి,రాఘవేందర్ గౌడ్ సి. హెచ్. రాజు ని హృదయపూర్వకంగా అభినందించారు.

# 1 కోటి విలువైన 10 టన్నుల నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

**- అక్రమ నకిలీ పత్తి విత్తనాల వ్యాపారంపై ఉక్కుపాదం**

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లాలో రైతులను మోసం చేస్తూ నకిలీ హెచ్ టి పత్తి విత్తనాలను అక్రమంగా విక్రయిస్తున్న వారిపై జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. సోమవారం నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పత్రిక సమావేశం నిర్వహించి, జిల్లాలో పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాల వివరాలను వెల్లడించారు. తేదీ 25.01.2026 సాయంత్రం నారాయణపేట మండలం బండగొండ గ్రామం మరియు కొత్తపల్లి మండలం భూనీడ్ గ్రామంలలో జిల్లా పోలీసులు, టాస్క్ ఫోర్స్ ప్రత్యేక పోలీసు బృందం మరియు వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో, సుమారు రూ.1 కోటి విలువైన 10 టన్నుల (100 క్వింటాళ్ల) నకిలీ ఐ పత్తి విత్తనాలను నిందితులైన తండ్రీకొడుకుల ఇళ్ల నుండి మరియు వారి స్వాధీనంలో నుంచి స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుల వివరాలు:** ఎ1: వి. బాలకృష్ణ నాయుడు, నివాసి: భూనీడ్ గ్రామం, కొత్తపల్లి మండలం, నారాయణపేట జిల్లా, ఎ2: శశివర్ధన్ నాయుడు, నివాసి: భూనీడ్ గ్రామం, కొత్తపల్లి మండలం, నారాయణపేట జిల్లా. ఈ ఘటనకు సంబంధించి నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్?లో ఒక కేసు, మద్దూరు పోలీస్ స్టేషన్?లో మరో కేసు చొప్పున మొత్తం రెండు కేసులు నమోదు చేయబడినట్లు ఎస్పీ తెలిపారు. విచారణలో, నిందితులు నకిలీ ఐ పత్తి విత్తనాలను అక్రమంగా రవాణా చేసి, నారాయణపేట జిల్లాలో రైతులకు అధిక ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు పొందుతున్నట్లు తేలింది. ఎ1 నిందితుడు గతంలో మద్దూరు, నర్వ మరియు దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడినట్లు వెల్లడైంది. ఆ కేసులన్నీ ప్రస్తుతం కోర్టుల్లో విచారణలో ఉన్నాయి.

**ఎస్పీ హెచ్చరిక:** ఎస్పీ మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న రైతులను మోసం చేసే నకిలీ విత్తనాల వ్యాపారంలో ఎవరైనా పాల్గొంటే, రవాణా చేసినా, సరఫరా చేసినా లేదా అధిక ధరలకు విక్రయించినా, వారిపై చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు ప్యాకింగ్ లేని లేదా అనుమానాస్పద విత్తనాలను కొనుగోలు చేయవద్దని, నకిలీ విత్తనాల వ్యాపారం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ మాట్లాడుతూ... ఇప్పుడు పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాలు సుమారు మూడు మండలాల్లో పంటలు వేయడానికి సరిపడే పరిమాణంలో ఉన్నాయని తెలిపారు. రైతులు గుర్తింపు పొందిన ఫర్టిలైజర్ షాపులలోనే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని, లాట్ నెంబర్ ఉన్న విత్తనాలనే కొనాలని సూచించారు. ఎక్కడైనా అక్రమంగా నకిలీ విత్తనాలు అమ్మితే వెంటనే పోలీసులకు లేదా వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

**అభినందనలు :** ఈ కేసును విజయవంతంగా ఛేదించినందుకు, డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో సమర్థవంతంగా పనిచేసిన నారాయణపేట మరియు కోస్గి సీఐలు, శివశంకర్, సైదులు, నారాయణపేట రూరల్ మరియు మద్దూరు ఎస్ఐలు విజయ్ కుమార్, రాముడు, టాస్క్ ఫోర్స్ ఎస్ఐ పురుషోత్తం, ప్రత్యేక పోలీసు బృందం మరియు వ్యవసాయ శాఖ అధికారులను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ అభినందించారు.

# తట్టమట్టి తీయనోళ్లకు ఓటు అడిగే నైతిక హక్కు ఎక్కడిది

- ప్రచార ఆర్భాటం, ప్రగల్భాలు తప్పా పనికి వచ్చే అభివృద్ధి ఎక్కడా..?
- మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా ప్రజలు
- కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**సూర్య, వనపర్తిప్రతినిధి:** వనపర్తినియోజకవర్గంలో నాయకులు ప్రచార ఆర్భాటం, ప్రగల్భాలు తప్పా పనికి వచ్చే అభివృద్ధి ఎక్కడని...తట్టమట్టి తీయనోళ్లకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు ఎక్కడిదని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణ నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మన హయాంలో కనివిని ఎరుగని రీతిలో పట్టణ అభివృద్ధి జరిగిందని,25నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి ఊసులేదన్నారు. దశాబ్దాల ప్రజల కల రోడ్ల విస్తరణ, జిల్లాఏర్పాటు, పార్కుల సుందరీకరణ, చెరువుల దురస్తుతో పట్టణం చూడ ముచ్చటగా తయారు అయ్యిందని అన్నారు.అన్ని మౌలిక వసతులు కల్పించుకొని పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినామని మనం చేసిన అభివృద్ధి మనకు శ్రీరామ రక్షగా కాపాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎంఎల్సి స్వామి గౌడ్ నేడు వనపర్తి వస్తున్న సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని నిరంజన్ రెడ్డి అన్నారు.

# జాతీయ పథకాన్ని ఎగరవేసిన సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయశీలో దగ్గర సోమవారం సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.మహాత్మా గాంధీ అంబేద్కర్ చిత్ర పటలకు పూల మాల వేసి నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు ప్యాడ్లు, నోటు బుక్స్ పంపిణీ చేసి, సర్పంచ్ శైలజ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మన భారత దేశంలో గణతంత్రం వచ్చి 77 సంవత్సరాలు 1947 లో స్వతంత్రం వచ్చినప్పటికీ మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు జనవరి26న 1950 నుండి దేశపరిపాలన పరంగా పూర్తిగా ప్రజాస్వామ్యంలో మనకు హక్కులనేటివి వచ్చాయి. మన భారతదేశానికి బ్రిటిష్ వాళ్ల చేతులు సిపాయిలుగా మారి మనం ఎన్నో కష్టాలు పడేవాళ్ళం అయినప్పటికీ మన జాతీయ నాయకులు కష్టపడి స్వతంత్రాన్ని అహింసవాదంగా నడిపించి స్వేచ్ఛగా బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టి మన హక్కులను భారత దేశ ప్రజలకు మన స్వేచ్ఛగా మన భారత రాజ్యాంగం మనకు కల్పించిందని సర్పంచ్ అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై సత్య రెడ్డి, ఉప సర్పంచ్ చేపల కండ్ల కర్రెన్న, సోమేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, రూమ్ తిమ్మారెడ్డి, రాగి మాన్ తిమ్మారెడ్డి, గుడికాటి ఆశన్న, తెలుగు కృష్ణమూర్తి, కొంకల గోకారన్న, శ్రీనివాస్ గౌడ్, సుభాన్, గ్రామపంచాయతీ కార్యదర్శి బసిరెడ్డి, గ్రామ వార్డు మెంబర్స్, గ్రామ యువకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి



**మాగనూర్ సూర్య న్యూస్ :** మాగనూరు మండల కేంద్రంలోని కొత్త కాలనీలో సమస్యలు పరిష్కరించాలని మాగనూరు కాలనీ దగ్గర రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరికి కాలనీ సమస్యల గురించి కాలనీ వాసులు, సీపిఎం పార్టీ అధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 1988లో 200 పైచిలుకు ఇండ్ల స్థలాలు కేటాయించి నప్పటినుంచి ఇప్పటివరకు ఆ కాలనీలో ఏలాంటి అభివృద్ధి పనులు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. వర్షాకాలం వచ్చిందంటే విషపురుగులు పాములు ఇళ్లలోకి వచ్చే పరిస్థితి ఉంది గుంతల మయంగా రోడ్డు కాలిబాటతో నడవలేని పరిస్థితితో అనేక ఇబ్బందులు పడుతున్నారు వాపోయారు. కావున కాలనీ ప్రజల సమస్యలు దృష్టిలో ఉంచుకొని వెంటనే కొత్త కాలనీ లోని డ్రైనేజీ, సిసి రోడ్డు, విద్యుత్తు, మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు సమస్యలు పరిష్కరించాలని మంత్రి ని వారు కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు?. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు భరత్ కుమార్, వాకిటి వెంకటయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె నర్సింలు , లంగటి శేఖర్ లంగటి అంజి, పి వంశీ ,రమేష్, ఉజ్జల్లి నరేందర్, ఉజ్జల్లి రాజు పుంజనూర్ రాజు, జాతికర్తి రామలింగం, హరిజన్ మార్కండేయ,మారెప్ప లంగటి ,శారదమ్మ ,లక్ష్మి పి శశిరేఖ ,శకుంతల ,తాయమ్మ మారెమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంస పత్రాలు అందుకున్న ధరూర్ గ్రామ వాసులను సన్మానించిన గ్రామ సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్



**ధరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవం నాడు ఉత్తమ సేవలందిన ప్రభుత్వ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందజేశారు. విద్యాశాఖ సమగ్ర శిక్షణ విభాగం జడ్పీహెచ్ఎస్ ధరూర్ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న సిఆర్పి నర్సింలకు ఉత్తమ సి ఆర్ పి గా ఎంపికైనరు వీరికి కలెక్టర్ చేతుల మీదుగా పరేడ్ గ్రౌండ్లో ప్రశంస పత్రాలు అందించారు. జిల్లా ఉత్తమ సీఈవోగా ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకు సీఈఓగా బిరాజుకు ప్రశంసా పత్రం అంది అందుకున్నారు. జిల్లా ఉత్తమ సిఆర్పి నర్సింలను,డీ.రాజును శాలువాతో పూలమాలతో సన్మానించిన ధరూర్ సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గణతంత్ర వేడుకలు



**మాగనూర్ సూర్య న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ పరిపాలన రాజ్యాంగ బద్ధంగా కొనసాగుతుందని తహశీల్దార్ పేర్కొన్నారు. అనంతరం జనగణమన ఆలపించిన విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు తాసిల్దార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు బాలరాజ్, శ్రీశైలం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్, నరసింహారెడ్డి, కృష్ణయ్య, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా మాద్వార్ తిమ్మప్ప పాలఉట్లు





**మక్తల్ సూర్య న్యూస్ :** మండల పరిదిలోని మాద్వార్ గ్రామంలో వెలిసిన గట్టు తిమ్మప్పస్వామి లక్ష్మీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం పాలఉట్ల కార్యక్రమం కనుల పండగగా జరిగింది. భక్తుల కోలాటం, చిన్నారులు దాండియా నృత్యాలు, అడుగుల భజనలు చేస్తూ ఊరేగింపుగా ముందుకు కదిలారు. అనంతరం వందలాదిగా తరలివచ్చిన భక్తుల నడుమ పాలఉట్లు కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ఉట్టి కొట్టేందుకు యువకులు పోటీ పడ్డారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు పాలఉట్లు కొట్టిన వారికి వంశపారంగా జాజాపూర్ ప్రతాప్రెడ్డి పోలీస్ ముకుంద రెడ్డి నారాయణరెడ్డి 21000 బహుమతి కురువెంకటేష్ కి సర్పంచ్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వర రావు చేతుల మీదుగా బహుమతి ప్రధానం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లేపల్లి ఆశప్ప వడ్ల శ్రీనివాస్ సక్రమల నరసింహ రామకృష్ణ ఆర్.ఎం.పి వెంకటేష్ గౌడ్ బి శంకరప్ప వడ్ల సత్యప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గిర్దావర్‌గా అవార్డు అందుకున్న శేఖర్



**వంగూరు సూర్య న్యూస్ :** మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శేఖర్ సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ గిర్దావర్ గా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్ఐ శేఖర్ ను అధికారులు ప్రజా ప్రతినిధులు మిత్రులు శ్రేయోభిలాషులు అభినందించారు.

# నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పునరంకితమవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తో కలిసి కలెక్టర్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ మైదానంలో పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప సర్వసత్తాక ప్రజాస్వామ్య దేశంగా రూపుదిద్దుకునేందుకు భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సారథ్యంలో ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా తయారు చేయబడి ఆమోదించబడిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీ నుండి అమలులోకి వచ్చి గణతంత్ర దేశంగా అవతరించిన విషయం మన అందరికి తెలుసు అన్నారు. ఈ రోజు మనందరికి పండుగ రోజు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. భారత స్వాతంత్ర్యశీ కోసం పోరాటం చేసిన అమర వీరులకు, రాజ్యాంగవేత్తలకు ఆమె జోహార్లు అర్పించారు. నారాయణపేట జిల్లా చేనేత వస్త్రాలకు ప్రసిద్ధి చెందిందనీ, తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు మరియు కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తోందన్నారు. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీపడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయం సృష్టించేలా, మన తెలంగాణ ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టిందని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలుచేస్తోందనీ మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తోందన్నారు. జిల్లాలో మహాలక్ష్మి పథకం ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి వరకు దాదాపు 2 కోట్ల 24 లక్షల 90 వేల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి 106 కోట్ల 72 లక్షల రూపాయలు లబ్ది పొందడం జరిగిందని తెలిపారు. నానాటికీ పెరుగుతున్న ధరల ప్రభావం పేద ప్రజలపై పడరాదన్న సంకల్పంతో కేవలం 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందనీ ఈ పథకం కింద జిల్లాలో 70,056 మంది లబ్ధిదారులకు 3 లక్షల 67 వేల 938 గ్యాస్ సిలిండర్లు సబ్సిడీ ద్వారా పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 9 కోట్ల 33 లక్షల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలలో జమచేయడం జరిగిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహ జ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోందని, ఈ పథకంలో దరఖాస్తు చేసుకొని అర్హులైన 81,788 మంది వినియోగదారులు జూన్ - 2024 నుండి జనవరి - 2026 వరకు 3 శాసనసభ నియోజకవర్గాలలో 38 కోట్ల రూపాయలు సబ్సిడి రూపంలో లబ్ది పొందుతున్నారన్నారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికై మనమందరము పునరంకితమవుదామని విజ్ఞప్తి చేస్తూ, ప్రగతి బాటలో ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ శాఖలలో, స్వచ్ఛంద సంస్థల లో ఉత్తమ సేవలందించిన అధికారులు ఉద్యోగులు సిబ్బందికి ఎస్పీతో కలిసి కలెక్టర్ ఉత్తమ సేవ ప్రశంశాపత్రాలను అందజేశారు. పరేడ్ మైదానంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రియాజ్ హాల్ హక్, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్, ఆర్డిఓ రామచంద్రనాయక్, కలెక్టరేట్ ఏవో శ్రీధర్, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు









**పాలమూరు సూర్య న్యూస్:** నేడు 77వ గణతంత్ర దినోత్సవాన్ని జడ్పీహెచ్ఎస్ తాటికొండ పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బైక్ని బాలు యాదవ్, గ్రామ సర్పంచి కల్పనా రెడ్డి గ్రామవార్డు మెంబర్లు పాల్గొని రాజ్యాంగ విశిష్టతను వివరించారు. విద్యార్థులు చెడ్డగా చదువుకొని మంచి ప్రయోజకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులుపట్నంచెన్నయ్య, వెంకటరత్నం ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**అక్షర ఉన్నత పాఠశాలలో...** నగరంలోని కురుహినిశెట్టి కాలనీ అక్షర పాఠశాలలో గణతంత్ర దినోత్సవంక ఘనంగా నిర్వహించారు. సందర్భంగా చిన్నారి బాలబాలికలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆహుతులను అలరించారు. గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను బాలబాలికలు ఎంతో చక్కగ వివరించారు.ఆటలపోటీలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవం చేసారు.స్కూల్ కరస్పాండెంట్ రామమొగులప్ప, ప్రిన్సిపాల్ రామకృష్ణ, పాఠశాల సిబ్బంది పాల్గొనారు.

**చాణిక్య పాఠశాలలో...**నగరంలోని చాణిక్య పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలరింపజేశాయి. పాఠశాల కరెస్పాండెంట్ కవిత, ప్రిన్సిపల్ వీరబ్రహ్మం చారి గణతంత్ర దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. డివిటిపల్లి డబల్ బెడ్రూం కాలనీలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలు, యువకులతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను మున్సిపల్ కార్మికుడు కృష్ణయ్య ఆవిష్కరించారు. మనువాద విష కౌగిలిలో భారతారాజ్యాంగం ఉందని, దేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ సమానమనే సమతా భావంతో అందరూ మెలగాలని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పి కొట్టాలని కోరారు. కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక అధ్యక్షులు సురేందర్ రెడ్డి ఉపాధ్యక్షులు అంబదాస్, రాఘవేందర్ గౌడ్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చారకొండ,సూర్య న్యూస్:** మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉమ. ఎంపీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ నాయక్, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్, ఆయా కార్యాలయాల వద్ద ఎంఈవో ఝాన్సీరాణి, హెడ్ కానిస్టేబుల్ శ్రీశైలంగౌడ్, సీఈవో వెంకటయ్య, జీహెచ్ఎం భగవాన్రెడ్డి, ఎస్వో మంజుల, వార్డెన్ బాల్ రాజు, మాజీ ఎంపీటీసీ గ్వార లక్ష్మణ్ జెండాను ఎగుర వేశారు. అదేవిదంగా మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద మొదటి సారిగా జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రవూఫ్, ఎంపీవో నారయణ, పంచాయతీ కార్యదర్శులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, ఉపసర్పంచ్ కీసరి మల్లేష్, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**నవాబుపేట్ సూర్య న్యూస్;** నవాబుపేట మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు,గ్రామపంచాయతీలు,విద్యాసంస్థలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయరాం నాయక్, వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ హరలింగం,పోలీస్ స్టేషన్లో ఎస్సై విక్రమ్,గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గీతారాణి,రైతు వేదికలో ఏవో కృష్ణ కిషోర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్.శ్రావణ్ కుమార్,ఎంఆర్సిలో ఎంఈఓ నాగ్యా నాయక్,వివిధ గ్రామాలలో ఆయా సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, మాడెమోని నర్సింహులు, నరసింహ చారి,గోపాల్ గౌడ్, శ్రీనయ్య, ప్రతాప్, కోట్ల రాజేష్, ఆహోజర్ అలీ, మెండే శీను, తాహెర్, ఆనంద్ పాల్గొన్నారు.

## *నేడు భారతదేశం మానవీయ విలువలతో కూడిన అగ్రరాజ్యం : బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి*

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో హెడ్?క్వార్టర్ అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం నేడు వేగంగా అభివృద్ధి చెందుతూ ప్రపంచంలో మానవీయ విలువలతో కూడిన అగ్రరాజ్యంగా ఎదుగుతోందని అన్నారు. అగ్రరాజ్యాల నుంచి వస్తున్న అనేక ఒత్తిడులను ఎదుర్కొంటూనే, వాటిని అధిగమించి దేశం సుస్థిరంగా ముందుకు సాగుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో 140 కోట్ల దేశ ప్రజలు మరింత జాగ్రత్తగా, దేశ హితాన్ని దృష్టిలో పెట్టుకుని నైపుణ్యంతో నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెంకట్ షెట్టి, సంజీవ గౌడ్, జటమోని నర్సయ్య, బొడ్డుపాండు, యుగేందర్ రెడ్డి, ప్రభాకర్, మల్లయ్య, చెన్నయ్య, యశోద, బాసవ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ ఉన్నత పాఠశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా స్ఫూర్తిదాయకంగా నిర్వహించారు.ఉదయం నిర్వహించిన ప్రభాతభేరిలో విద్యార్థులు అత్యంత పొడవైన జాతీయ జెండాను చేతబట్టి మండల వీధుల్లో సందడి చేయగా, ప్రజల నుంచి విస్తృత ప్రశంసలు లభించాయి. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ప్రభాతభేరిలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, చూపరులను మంత్రముగ్ధులను చేసింది. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ రఘుపతి రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పాఠశాల తరగతి గదిలోనే నిర్మాణం అవుతుంది. ఉపాధ్యాయులు తమ బాధ్యతను గుర్తించి విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి అని అన్నారు. గురువును దైవంగా భావించే భారతీయ సంస్కృతిలో గురువు స్థానం అత్యంత గొప్పదని పేర్కొన్న ఆయన, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని క్రమబద్ధమైన ప్రణాళికతో చదువులో ముందుకు సాగాలని సూచించారు. చదువుతో పాటు పర్యావరణ పరిరక్షణపై చిన్ననాటి నుంచే అవగాహన కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థి కనీసం ఐదు మొక్కలను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ రచనలో పాలుపంచుకున్న మహనీయులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల పరిధిలోని చంద్రబండ తండా గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేళావత్ చిట్టి శంకర్ నాయక్, ఉపసర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో గ్రామపాఠశాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాయకత్వంలో రూపుదిద్దుకున్న భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని అన్నారు. విభిన్న మతాలు, కులాలు, భాషలు కలసి ఏకత్వంతో జీవించడమే భారత ప్రత్యేకతగా పేర్కొన్నారు.నూతన సర్పంచ్ పాలకవర్గం మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామప్రజలు సహకరించాలని కోరారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పంచాయతీ కార్యదర్శి మహేష్ గతంలో ఇచ్చిన హామీ మేరకు రూ.6,000 విలువైన బీరువాను పాఠశాలకు బహుకరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు మూడావత్ శంకరమ్మ, హన్మంతు నాయక్, జరుపుల బుట్టి తారు నాయక్?తో పాటు కేతావత్ గేమ్యా నాయక్, కోడావత్ సోమ్లా నాయక్, కేతావత్ భాస్కర్ నాయక్, జరుపుల శక్రు నాయక్, మూడావత్ బాలు నాయక్, కేతావత్ వేణుగోపాల్, కేళావత్ లక్ష్మణ్ నాయక్, కేతావత్ రామశీల నాయక్ తదితరులు పాల్గొన్నారు.





















**అడ్డాకుల సూర్యన్యూస్:** అడ్డాకుల మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విద్యార్థులు, అధికారులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. అడ్డాకుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, బ్యాంకులు, మహిళా సమైక్య కార్యాలయం, సింగిల్ విండో కార్యాలయం, గ్రామపంచాయతీ, గ్రంథాలయం, పశువుల దవాఖాన, పీహెచ్ సీ, ఎంపీడీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం దగ్గర అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో సద్గుణ, స్థానిక సర్పంచ్ దశరథ్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, డీ సీ సీ కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రంగన్న గౌడ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

**కోయిల్‌కొండ సూర్యన్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలోని శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ ఆవిష్కరించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో విద్యార్థుల నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఆట పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు స్వతంత్ర సమరయోధుల ను స్మరిస్తూ గ్రామంలో విద్యార్థులతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు, యువకులు, శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ సూర్యన్యూస్:** మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో, పాఠశాలలలో, అంబేద్కర్ భవనం, యువజన సంఘాలు జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గ్రామపంచాయతీలో ఇటీవలే నూతనంగా ఎన్నిక కాబడిన సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయం పై ఎమ్మార్వో స్వప్న, ఎంపీడీవో కార్యాలయం పై గీతాంజలి, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు, వ్యవసాయ కార్యాలయం పై ఏవో సిద్ధార్థ, మండలంలోని వివిధ శాఖల అధికారులు వారి వారి కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నచింతకుంట, సూర్యన్యూస్;** మండల వ్యాప్తంగా గణతంత్రదినోత్సవ వేడుకలు సోమవారం చిన్నచింతకుంట మండలంలోని ఆయా గ్రామాలలో ఘనంగా జరిగాయి.మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, విద్యాసంస్థలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కె ఎల్లన్న,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీ నరసింహ ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ పి మురళి కృష్ణ వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏవో రాజేష్ ఖన్నా పశు వైద్య అధికారి కార్యాలయంలో వైద్యాధికారి సత్య రాధ మండల మహిళ సమైక్య కార్యాలయంలో ఏపీఎం నాగమణి పోలీస్ స్టేషన్ లో ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి శిరీష గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మానస దశరథ్, ఎస్సీ హాస్టల్ లో వార్డెన్ విజయ్ కుమార్ బీసీ హాస్టల్‌లో వార్డెన్ రాములు కేజీబీవీలో ఎస్ ఓ హేమలత ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో అంగన్వాడి కేంద్రాలలో ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు వివిధ గ్రామాలలో ఆయా సర్పంచులు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా తహసిల్దార్ కే ఎల్లన్న ఎంపీడీవో లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలాల కోట్లాది ప్రజల ఆశలు ఫలించి శుభదినం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగ ము అమల్లోకి వచ్చిన సందర్భంగా రాజ్యాంగాన్ని మనమందరం గౌరవిస్తూ బాధ్యత యుత పౌరులుగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు ఈ కార్యక్రమం లో సర్పంచులు అధికారులు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

**పెద్దమందడి** మండల కేంద్రంలోని 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో పాండు నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు ఎంపీడీవో కార్యాలయంలో తాళ్ల పరిణత పోలీస్ స్టేషన్లో ఎస్సై జలంధర్ రెడ్డి మహిళా సమైక్య భవనం మరియు జూనియర్ కళాశాలలో జూనియర్ కళాశాలలో మరియు ఆయా స్కూల్ ల దగ్గర ప్రధానోపాధ్యాయులు గ్రామపంచాయతీ దగ్గర సర్పంచ్ గంగమ్మ రవి అంగన్వాడి సెంటర్లో అంగన్వాడీ టీచర్లు ఆయా గ్రామాలలో ఆయా సర్పంచులు ఎగురవేశారు ఈ కార్యక్రమంలో మండల వివిధ పార్టీ నాయకులు గ్రామస్తులు సర్పంచ్ మాజీ సర్పంచ్లు ప్రభుత్వ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండలంలో 77వ గణతంత్ర దినోత్సవం సోమవారం ఘనంగా జరుపుకున్నారు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు గ్రామపంచాయతీ కార్యలయాలు పాఠశాలలు బ్యాంకు లు దగ్గర జాతీయ జెండా ఎగురవేశారు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ తిలక్ రెడ్డి ఎంపీడీవో కార్యాలయం ముందు ఆయేష్ అంజు మ్ పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై జగన్మోహన్ జాతీయ జెండాను ఎగరవేశారు అదేవిధంగా వ్యవసాయ కార్యాలయం ముందు ఏఓ కరుణశ్రీ ఎం ఆర్ సి భవనం ముందు ఎంఈఓ చంద్రశేఖర్ బస్టాండ్ దగ్గర ఉన్న గాంధీ విగ్రహం దగ్గర సర్పంచ్ కర్రోళ్ల స్వప్న ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ కృష్ణకుమారి జెడ్ పి హెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాల ముందు హెచ్ఎంటి విజయ జడ్.పి.హెచ్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ముందు రంగస్వామి జెండా ఎగురవేశారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు అధ్యక్షుడు శివన్న శాఖ గ్రంథాలయం ముందు శంకరయ్య ఎస్బిఐ బ్యాంకు ముందు మేనేజర్ సాయి కృష్ణ జెండా ఎగరవేశారు కాగా బస్టాండ్ దగ్గర సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్ లు జాతీయ గీతం ను ప్రారంభించారు.

# అంబులెన్స్ డ్రైవర్ నరసింహకు జిల్లా స్థాయి గణతంత్ర పురస్కారం



పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్ : మండలంలోని పెద్దకార్పాముల గ్రామానికి చెందిన అంబులెన్స్ డ్రైవర్ తప్పేట నరసింహకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారం లభించడం జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. 102, 104 అంబులెన్స్ సేవల ద్వారా నాగర?కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుసంధానంగా పనిచేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అనేక మంది రోగులను సకాలంలో ఆసుపత్రికి చేర్చడంలో నరసింహ విశేష కృషి చేశారు. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఆపదలో ఉన్నవారికి అందించిన సేవలే ఈ గౌరవానికి కారణమని అధికారులు తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా నరసింహ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడటమే నా ధ్యేయం. నా సేవలను గుర్తించి ఈ గౌరవం అందించడం గర్వంగా ఉంది. ఈ పురస్కారం మరింత బాధ్యతతో సేవలు అందించేందుకు ప్రోత్సాహంగా నిలుస్తుంది అని అన్నారు. నరసింహకు లభించిన ఈ గుర్తింపుపై పెద్దకార్పాముల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన వ్యక్తికి జిల్లా స్థాయి పురస్కారం రావడం ప్రతి ఒక్కరికి గర్వకారణమని తెలిపారు. ప్రజల ప్రాణాలను కాపాడే సేవలో ఉన్న అంబులెన్స్ సిబ్బందికి ఈ పురస్కారం ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికైన గాజుల వెంకటేశ్వరరావు.



పదర. సూర్య న్యూస్ : పదర మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గాజుల వెంకటేశ్వరరావు ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ అవార్డుకు ఎంపికైనారు అయితే. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నీ పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన సమావేశంలో నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ చేతుల మీదుగా వెంకటేశ్వరరావు ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా అవార్డు తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావుకు ప్రశంసా పత్రం తో పాటు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వరరావు 1995 నుండి పంచాయతీ కార్యదర్శి గా. జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. అతను చేసిన సేవలను గుర్తించి అందుకు గుర్తింపుగా ప్రభుత్వం ఉత్తమ జూనియర్ అసిస్టెంట్ గా అవార్డును అవార్డు అందజేసింది. వెంకటేశ్వరరావుకు ఉత్తమ అధికారి అవార్డు రావడంతో మండల ప్రజా పరిషత్ అధికారులు. సిబ్బంది. ప్రజా ప్రతినిధులు. గ్రామస్తులు. ప్రజలు వెంకటేశ్వరరావును అభినందించారు.

## ఐపిఆర్ ఫోటోగ్రాఫర్ బుసిపాగా శ్రీనుకు గణతంత్ర దినోత్సవ ఉత్తమ ప్రతిభ పురస్కారం



నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ : నాగర్‌కర్నూల్ జిల్లా పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఐపిఆర్ ఫోటోగ్రాఫర్ బుసిపాగా శ్రీనుకు 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అత్యుత్తమ ఫోటోగ్రఫీ విభాగంలో ప్రతిష్ఠాత్మక "ఉత్తమ ప్రతిభ పురస్కారం" లభించింది. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర?కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, నాగర?కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డిలు సంయుక్తంగా శ్రీనుకు అందజేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ జిల్లా అధికారులు, పాత్రికేయుల ప్రశంసలు పొందుతున్న బుసిపాగా శ్రీను, జిల్లాకు తరచూ సందర్శించే జాతీయ, రాష్ట్రస్థాయి ప్రముఖులు, అలాగే జిల్లాస్థాయి ఉన్నతాధికారుల కార్యక్రమాలను కవర్ చేస్తూ ఉత్తమమైన ఛాయాచిత్రాలను ప్రతిరోజూ దినపత్రికలకు అందిస్తూ తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం నాడు ఆయనను ఉత్తమ ఫోటోగ్రాఫర్?గా ఎంపిక చేసి అవార్డు ప్రదానం చేయడం పట్ల జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కార్యాలయ సిబ్బంది, పలువురు పాత్రికేయులు శ్రీనును ఘనంగా అభినందించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎంపీడీవో ధనుంజయ గౌడ్



కోయిలకొండ సూర్య న్యూస్: జనవరి 26 గణతంత్ర దినోత్సవ సందర్భంగా కోయిలకొండ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న ధనుంజయ గౌడ్ కలెక్టర్ విజయేంద్ర బోయి చేతుల మీదిగా ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, అవార్డు అందుకున్నందుకు సంతోషంగా తెలియజేశారు. అదేవిధంగా మండలంలో ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసినందుకు జిల్లా అధికారులు గుర్తించి ఉత్తమ అవార్డు ఇవ్వడం జరిగింది తెలిపారు. అవార్డు ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీడీవో ను మండల ప్రజా ప్రతినిధులు , అధికారులు అభినందించారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న గోపాలమిత్ర రామకృష్ణ



కోయిలకొండ సూర్య న్యూస్ : జిల్లా పశుసంవర్ధక శాఖ లో ఉత్తమ సేవలు నిర్వహించిన కోయిలకొండ మండల గోపాలమిత్ర రామకృష్ణకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న గోపాలమిత్ర రామకృష్ణ మాట్లాడుతూ రైతులకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ పశువులకు సేవలు అందించినందుకు నా సేవలను గుర్తించి నాకు అవార్డు ప్రధానం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఉత్తమ అవార్డు ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్ లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఉత్తమ అవార్డు అందుకున్న రామకృష్ణను తోటి గోపాల మిత్రులు అభినందించారు.

## ప్రగాఢ సానుభూతి తెలియజేసిన శ్రీ ఆంజనేయ ట్రావెల్స్ యూనియన్ సభ్యులు



ఇటిక్యాల సూర్య న్యూస్: జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలం కొండపేట గ్రామానికి చెందిన తెలుగు శేషు కార్ ఆక్సిడెంట్ లో మరణించడం జరిగింది విషయం తెలిసిన వెంటనే ఇంటికి వెళ్లి భౌతికకాయాన్ని పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి 21000/రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు బిఆర్ టి యు అల్లంపూర్ అధ్యక్షుడు బలగరి ఉపేంద్ర బాబు వారితో శ్రీ ఆంజనేయ ట్రావెల్స్ శ్రీనివాస్ యాదవ్ మంద బాలు మంద ప్రేమ్ కుమార్ రాము బోయ ఆంజనేయులు గజేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



ఆత్మకూరు /సూర్య న్యూస్: ఆత్మకూరు పట్టణానికి చెందిన పలువురు సోమవారం నియోజకవర్గ కేంద్రం మక్తల్ పట్టణంలో రాష్ట్ర పశుసంవర్ధక క్రీడా శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో పలువురు మైనార్టీలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమాల్లో పాల్గొని జైలుకు వెళ్లి శిక్షలు అనుభవించిన ఉద్యమకారులకు గత పాలకులు విస్మరించారని సరైన గుర్తింపు గౌరవం ఇవ్వలేదని తెలంగాణ ఉద్యమకారుడు దివంగత ముఖీ ద్ కుమారుడు మునీర్ అన్నారు. చేరిన వారిలో సలీమా బేగం అబ్దుల్ మునీర్ సలీం హలీం షరీఫ్ అహ్మద్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు ,రాయచూరు పరమేష్ ,తులసి రాజు యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులను సన్మానించిన మాల మహానాడు .మాలఉద్యోగుల ఐక్యవేదిక అచ్చంపేట డివిజన్ కమిటీ.

పదర. సూర్య న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎంపీ. ఎమ్మెల్యే. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారుల అవార్డులు పొందిన అధికారులను మాల మహానాడు. మాల ఉద్యోగుల ఐక్యవేదిక సంయుక్త ఆధ్వర్యంలో బిజినపల్లి మండలం లో డీటీగా పనిచేస్తున్న రవికుమార్ను. నీటిపారుదల శాఖలో డి ఈ పనిచేస్తున్న రమేష్ ను. వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న రాజును. మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న గాజుల వెంకటేశ్వరరావును సోమవారం నాడు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాల మహానాడు అచ్చంపేట డివిజన్ అధ్యక్షులు కలుముల బాలస్వామి మాట్లాడుతూ నిజాయితీ నిబద్ధతతో విధి నిర్వహణలో ప్రజలకు తమ సేవలు అందించి వృత్తికి వన్నె తెచ్చి నేడు ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులను సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగిందని బాలస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల ఐక్యవేదిక డివిజన్ నాయకులు ఆంజనేయులు. లింగయ్య,. మాల మహా నాడు నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పురస్కారాలు అందుకున్న సిఐ,ఎస్ఐ



ఆత్మకూరు /సూర్య న్యూస్: ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సిఐ శివకుమార్ ఎస్సై జయన్న సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతిలో మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. ఇటీవల బదిలీపై వచ్చిన జయన్న పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో కృషి చేస్తామని సీఐ శివకుమార్ పేర్కొన్నారు. ఉత్తమ సేవా పురస్కారాలు రావడం పట్ల ఆత్మకూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పట్టణ ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# సమ్మక్క సారక్క జాతరకు బయలుదేరిన గిరిజన నాయకులు.



పెద్దకొత్తపల్లి/ కొల్లాపూర్. సూర్య న్యూస్: గిరిజనుల ఆరాధ్య దైవాలైన సమ్మక్క సారక్క దర్శనం కోసం గిరిజన సమాజం భక్తిశ్రద్ధలతో బయలుదేరింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ములుగులో కొట్లాది భక్తులతో జరుగుతున్న సమ్మక్కసారక్క జాతరలో పాల్గొనడానికి కొల్లాపూర్ ప్రాంతానికి చెందిన గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పయనమయ్యారు. కొల్లాపూర్ పట్టణంలోని గిరిజన భవనం నుంచి ఈ భక్తి యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రకు కొల్లాపూర్ మాజీ సర్పంచ్ మూడావత్ హన్మంతు నాయక్ నాయకత్వం వహించారు. ఈ యాత్రలో చంద్రబండ తండా సర్పంచ్ కేతావత్ శంకర్ నాయక్, యంగంపల్లి తండా సర్పంచ్ పాత్లావత్ లాలిబాలు నాయక్, బోడబండ తండా సర్పంచ్ యస్. గోపి నాయక్, లచ్చ నాయక్ తండా సర్పంచ్ మూడావత్ రాము నాయక్ పాల్గొన్నారు. జొన్నలబొగుడ మాజీ వీరజ భద్యా నాయక్, గిరిజన నాయకులు పీన్యా నాయక్, రెడ్డిరామ్ నాయక్, ఇరిగేషన్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్,ఉపాధ్యాయులు శంకర్ నాయక్, శంకర్ నాయక్, ఎ+ రాజు నాయక్తో పాటు వడిత్య శ్రీను, శ్రీనివాసులు, బాలయ్య, రాంబాబు, నర్సయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. సమ్మక్కసారక్క జాతర గిరిజనుల ఆత్మగౌరవానికి, సంస్కృతికి ప్రతీక అని, అడవితల్లి ఆశీస్సులతో గిరిజన సమాజానికి శాంతి, శ్రేయస్సు కలగాలని నాయకులు ఆకాంక్షించారు. ఐక్యత, సంప్రదాయాల పరిరక్షణే ఈ యాత్ర ప్రధాన సందేశమని వారు తెలిపారు.

## విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి..



వెల్దండ. సూర్య న్యూస్ : మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వసంతపు వెంకటయ్య (55) విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానిక ఎస్. ఐ కురుమూర్తి తెలిపారు. ఎస్. ఐ తెలిపిన వివరాల ప్రకారం.గత నెల 21 న వ్యవసాయ పొలంలో మరమ్మతు కు గురైన ట్రాన్స్ ఫార్మర్ వద్ద హెడ్ పీస్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదం తో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు . వెంకటయ్య భార్య తిరుపతమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పట్టణంలో పలు ప్రాంతాల్లో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గాంధీ పార్క్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, ఆటో యూనియన్ కార్యాలయం, హౌసింగ్ బోర్డ్ ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నాగర్?కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్?లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి, వివిధ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. తదనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన శకటాలను, సమాచార స్టాళ్లను సందర్శించి ఆయా శాఖల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## పదరలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



**పదర. సూర్య న్యూస్ :** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో సోమవారం నాడు ప్రజలు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు పదర గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచు రాయ ఎల్లమ్మ. జాతీయ జెండాను ఎగరవేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకటయ్య. తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సురేష్ బాబు. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై శ్రీనివాస్. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పూల్య నాయక్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు బాల్ లింగం. స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద యువజన సంఘం మండల అధ్యక్షులు ప్రశాంతచారి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద. వ్యవసాయ కార్యాలయం వద్ద ప్రభుత్వ. పాఠశాలలో. అంగన్వాడి కేంద్రాల వద్ద గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వివేకానంద యువజన సంఘం మండల అధ్యక్షులు ప్రశాంతచారి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల జాతీయ నాయకుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వారి బాటలో నడవాలని ఆయన యువతకు ఇలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయ ఎల్లమ్మ. ఉప సర్పంచ్ రమేష్. ఎంపీడీవో వెంకటయ్య. పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్. గోలి శ్రీనివాసులు. రవి ముదిరాజ్. ముత్యాలు. సైదులు. రాజు. విద్యార్థులు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## యంగంపల్లి గ్రామంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్య న్యూస్ :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాడూరు మండలం యంగంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గడుసు జ్యోతి, అలాగే గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ వి. కొండల్ రావు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి మాట్లాడుతూ, 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, ఆ రోజు నుంచే భారత పౌరులకు ఓటు హక్కు లభించి, తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకొని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వాములయ్యే అవకాశం కలిగిందని తెలిపారు. అలాగే పాఠశాలలో ఉన్న పలు సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా, వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని సర్పంచ్ సానుకూలంగా స్పందించారని అంతేకాకుండా గ్రామ ప్రజల్లో విద్యపై అవగాహన కల్పించి, విద్యార్థుల నమోదు పెంచేందుకు గ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నికైన తరువాత తొలిసారిగా పాఠశాలను సందర్శించిన సర్పంచ్, ఉపసర్పంచ్?లకు పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయురాలు గడుసు జ్యోతి శాలువాలు కప్పి చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సత్యం, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్ సరస్వతి, గ్రామ సెక్రెటరీ మంజుల, గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల స్లీపర్ కురుమయ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వంగూరు సూర్య న్యూస్ :** మండలంలో సోమవారం ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు వివిధ పార్టీలు యువజన సంఘాలు కుల సంఘాల ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులచే ప్రభాతభేరి నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ మురళీమోహన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో బ్రహ్మచారి ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయం ముందు ఏపీవో శివశంకర్ గౌడ్ మహిళాసమాఖ్యకార్యాలయం ముందు ఏపీఎం సైదులు తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో హెచ్ఎం ఇంచార్జ్ ఎంఈఓమురళీమనోహరాచారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మెడికల్ ఆఫీసర్ శాంతాబాయి రైతు వేదిక ముందు మండల వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ ఐ మహేష్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచు పురుగుల యాదయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ యువజన సంఘం ముదిరాజ్ కులసంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎరవేసి వేడుకలను జరుపుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలలోని అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు నూతనంగా ఎన్నికైన సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పార్టీ నాయకులు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కల్వకోలులో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ రిపబ్లిక్ డే వేడుకలు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని కల్వకోలు గ్రామంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వాసవి క్లబ్, వనిత క్లబ్ పెద్దకొత్తపల్లి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వనిత క్లబ్ అధ్యక్షురాలు సోమిశెట్టి శ్రీలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడిన ఆమె, వ్యక్తి నిర్మాణమే దేశ నిర్మాణానికి పునాది అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యత అని, భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ చెట్లు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ గువ్వల కురుమయ్యలను వాసవి క్లబ్, వనిత క్లబ్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో వాసవియన్స్ ఆర్యవైశ్య పెద్దలు, గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్, వనిత క్లబ్ పెద్దకొత్తపల్లి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి సమన్వయంతో నిర్వహించారు.

## రైతు ఐక్యవేదికలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని రైతు ఐక్యవేదికలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో శిరీష జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండల ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ, భారతదేశానికి లభించిన స్వాతంత్ర్యం ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమని అన్నారు. బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కోసం అసంఖ్యాక వీరుల ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. ఆ త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా



జీవిస్తూ ప్రజాస్వామ్య హక్కులను అనుభవిస్తున్నామని తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని పేర్కొన్న ఆమె, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తు చేస్తుందని చెప్పారు. స్వాతంత్ర్యానికి అర్థం కేవలం హక్కులకే పరిమితం కాదని, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తితో ముందుకు సాగడమే నిజమైన స్వాతంత్ర్యమని ఏఈవో శిరీష స్పష్టం చేశారు. యువత రాజ్యాంగ విలువలను పాటిస్తూ దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు, మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా జరిపారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



**సూర్య, వనపర్తి ప్రతినిధి :** దేశ రాజ్యాంగం , దేశ ప్రజాస్వామ్యానికి ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అంతకు ముందు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ.... దేశ గణతంత్ర, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఎందరో మహనీయులు వారు చేసిన సేవలను కొనియాడారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలుస్తుందని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ప్రతిఫలమే దేశం ప్రపంచంలో గర్వించదగ్గ స్థాయికి చేరిందని అన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ విలువలను పాటిస్తున్న దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని , దేశ గౌరవం, స్వేచ్ఛకు, సమానత్వానికి, సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ డిసిసి అధ్యక్షులు శంకర్ ప్రసాద్, మహిళా రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి, మాజీ కౌన్సిలర్లు బ్రహ్మచారి, జయసుధ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ రావు, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి కాంగ్రెస్ యూత్ నాయకులు పాండు సాగర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో సోమవారం 77వ గణతంత్ర వేడుకలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో ఆఫీస్ నందు షేక్ చాంద్ పాషా, న్యాయస్థానం నందు జూనియర్ సివిల్ జడ్జి శిరీష, మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ శశిధర్ ,మార్కెట్ యార్డ్ నందు చైర్మన్ రహమతుల్లా ,ఎంపిడిఓ కార్యాలయంలో శ్రీపాద, ఎస్సై కార్యాలయంలో జయన్న, సీఐ కార్యాలయంలో శివకుమార్, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**ఆత్మకూరు /సూర్యన్యూస్:** ఆత్మకూరు పట్టణంలోనివివిధ ప్రవేటు పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఎన్.వి.రామన్ పాఠశాల యందు జరిగిన కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఆన్సి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాము అని పేర్కొన్నారు రాజ్యాంగం ఇచ్చిన విలువలో స్వేచ్ఛ సమానత్వం న్యాయం సోదర భావం జీవితంలో అందరూ పాటించాలని తెలిపారు.పాఠశాల డైరెక్టర్ ఎం శ్రీధర్ గౌడ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీవాణి హై స్కూల్లిపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉదయం విద్యార్థులు పట్టణంలో ప్రధాన వీధుల గుండా ప్రభాతభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అడ్వైజర్ విశేషాలు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం విశ్వేశ్వర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు భారతదేశం ఒక సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ భారతదేశం పేరుగాంచినదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లతా గంగాధర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెబ్బేరుసూర్య న్యూస్ :** స్థానిక మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని అయా గ్రామాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు.పెబ్బేరు పట్టణ కేంద్రంలోని పోలీస్?స్టేషన్ దగ్గర ఎస్?ఐ యుగంధర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో వెంకటేశ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళి గౌడ్,ప్రెస్ క్లబ్ కార్యాలయం దగ్గర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జి. బాలవర్ధన్,వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో షేక్ మున్నా,ఎంఈవో జయరాములు పతాకాన్ని అవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు,అధికారులు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం అమలులోకి వచ్చి పేద బడుగు బలహీన వర్గాలకు హక్కులు కల్పించిందన్నారు. మహిళలకు సమాన అవకాశాలు వచ్చాయన్నారు.ప్రస్తుత సమాజంలో యువత స్వాతంత్ర ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలని మంచి మార్గంలో పయనించాలని హితవు పలికారు.అనంతరం జాతీయ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**రాజోలి సూర్య న్యూస్:** జోగుళాంబ గద్వాల్ జిల్లా రాజోలి మండల కేంద్రంలో పంచాయితీ కార్యలయం నందు జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సర్పంచ్ సి గంగిరెడ్డి ఉప సర్పంచ్ సంధ్య శ్రీరామ్ రెడ్డి జెండా ఆవిష్కరణ గావించారు ఈ సందర్భంగా సి గంగిరెడ్డి మాట్లాడుతూ 1950జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా మనము ఈ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటాము అని అన్నారు రాజ్యాంగం మనకు అందించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను స్మరించుకుంటూ మనగ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్ళాలని అన్నారు ఆ తరువాత మండల కేంద్రంలో ని జడ్ పి హై స్కూల్ లో జెండా ఆవిష్కరణ కు హాజరై పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు నేటి పిల్లలే రేపటి పౌరులు మీరు బాగా చదువుకుని మంచి పౌరులుగా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ మరియు ప్రజలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల లో పాల్గొన్న బీజేపి కంటేస్టడ్ ఎంఎల్ఏ రాజగోపాల్



**రాజోలి సూర్య న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వడ్డేపల్లి మున్సిపాలిటీలో అలంపూర్ నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జి రాజగోపాల్ నివాసం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులను బాధ్యతలను ప్రతి ఒక్క పౌరుడు గుర్తుంచుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాతల త్యాగాలు , స్వాతంత్ర్య సమర యోధుల పోరాట ఫలితంగా మనకు లభించిన ఈ గణతంత్ర దినోత్సవాన్ని గౌరవంగా నిలబెట్టాలని తెలిపారు. అలాగే దేశ ఐక్యత , సమగ్రతను అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ గౌడ్, జిల్లా ఓబిసి మోర్చ ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేశ్వర్లు , మాజీ మండల అధ్యక్షుడు నర్సింహులు, మోహన్ యాదవ్ , అశోక్ , రాజశేఖర్ గౌడ్ , బోయ శివుడు, అయ్యరాజు , బికె శ్రీను, రాఘవేంద్ర , ఆచారి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన గణతంత్ర దినోత్సవ వేడుకలు....



**సూర్య ఉండవల్లి న్యూస్ :** అన్ని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయం అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను రేపరెపలాడించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయం అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించి భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు జెండా ఆవిష్కరణ చేసి నూతన ఉత్తేజాన్ని పొందారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు ప్రభాకరు మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి అధికారి తిరుపతన్న పోలీస్ స్టేషన్లో ఎస్సై శేఖర్. వ్యవసాయ అధికారి. వే లుగు సిబ్బంది ఇంద్ర మహిళా సమాఖ్య. విద్యుత్ శాఖ సబ్ డివిజన్లో ఏ డి నవీన్ బాబు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను ప్రధానోపాధ్యాయులు యజమాన్యాలు. విద్యార్థితో ర్యాలీగా వేడుకలను జయప్రదం చేశారు. అల్లంపూర్ చౌరస్తా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విజయ్ జండావిష్కరణ. వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ దొడ్డ స్వామి జెండా ఆవిష్కరణ. విశ్వశాంతి వైష్ణవి ప్రయాగ ప్రైవేటు పాఠశాలలను విద్యార్థులు ఆటలు పాటలతో సంస్కృతి కార్యక్రమాలు వంటి నిర్వహించారు. అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభాకర్ ఎంపీడీవో తిరుపతి అన్న వ్యవసాయ అధికారి అనిత ఎస్సై శేఖర్ పంచాయతీ కార్యదర్శులు ఆయా శాఖల అధికారులు సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



**మల్దకల్ సూర్య న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ఎగురవేసి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం పాఠశాల విద్యార్థులకు బహుమతులు అలాగే పంచాయితీ సిబ్బంది కి డ్రెస్ కోడ్ అందజేసినారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామంలో పురవీధులలో చెట్లకు రంగులు వేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కులు, బాధ్యతలు ప్రతి పౌరుడు గుర్తించుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత అనే తెలిపారు. రాజ్యాంగ నిర్మాతల త్యాగాలు, స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగా మనకు లభించిన ఈ గణతంత్రాన్ని ఘోరంగా నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాం రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహులు, పరుశ, ఎంపీ ఓ జాకీర్ పాష, సూపరింటెండెంట్ పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాశ్ రెడ్డి, ఏపీవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**చిన్నంబావి /సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయలలో, పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం( రిపబ్లిక్ డే) ను నిర్వహించడం జరిగింది, అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు, అనంతరం ఎంపీడీవో సుర్ణ అదర్స్ గౌడ్, ఎంపీపీ చీర్ల సురేష మాట్లాడుతూ, ఇవాళ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు అని, మన రాజ్యాంగం అతి సుదీర్ఘమైన రాజ్యాంగంగా పేరు పొందిందని, దీనిని రచించడానికి రెండు సంవత్సరాల 11 నెలల,18 రోజులు పట్టిందని వారు తెలియజేశారు, భారతదేశం లో అత్యున్నత చట్టం, ప్రాథమిక రాజకీయ నియమావళి, ప్రభుత్వ వ్యవస్థ నిర్మాణం, విధానాలు, అధికారాలు ప్రభుత్వ సంస్థల విధులు గుర్తించేలా నిర్దేశించిందని తెలిపారు, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, పౌరుల విధులను నిర్దేశించడం జరిగిందని ఇంతటి మహత్తరమైనటువంటి రాజ్యాంగానికి మనకు అందించిన మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు, భారతదేశశీ, విభిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన దేశమని, అన్ని వర్గాల వారికి అన్ని మతాల వారికి, అన్ని కులాల వారికి స్వేచ్ఛాయుతను అందించిన గొప్ప దేశం భారతదేశమని వారు తెలియజేశారు, ఎందరో స్వతంత్ర సమరయోధుల పుణ్యఫలం మన భారతదేశం అని, ఆ స్వేచ్ఛ వాయువులను మనందరికీ అందించిన ఆ అమరవీరులందరికి జోహార్ అంటూ వారు నినదించారు, ఈ కార్యక్రమంలో మండల, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**దరూర్ సూర్య న్యూస్:** మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయం అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను రేపరెపలాడించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయం అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించి భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచులు ధరూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ డిఆర్ విజయ్ కుమార్, వామన్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ పర్ణిక రెడ్డి, ర్యాలంపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వెంకట్రామిరెడ్డి , శక్తి కాంప్లెక్స్ నందు డిఆర్ శ్రీధర్, బీ సీ ఎస్ ఆర్ కాంప్లెక్స్ నందు బండ్ల లక్ష్మీదేవి జెండా ఆవిష్కరణ చేశారు. విద్యార్థులకు స్వీట్లు పంచి బహుమతులను ప్రధానం చేశారు.తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు బి నరేందర్ ఎంపీడీవో కార్యాలయంలో, బీసీ హాస్టల్ నందు మండల వ్యవసాయ అగ్రికల్చర్ ఆఫీస్ నందు విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు మరియు వివిధ ప్రభుత్వ ప్రైవేట్ కార్యాయాలలో జెండా ఆవిష్కరించారు.ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వైయస్సార్ చౌరస్తాలో ప్రైవేటు పాఠశాలలను విద్యార్థులు ఆటలు పాటలతో సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కృష్ణ సూర్య న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సంగమ పాఠశాలలో వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. అంతకుముందు విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఆనంతరం పాఠశాల కరస్పాండెంట్ శివరాజ్ పాటిల్ మువన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన శుభ సందర్భంగా దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని విద్యార్థులకు అవగాహన కల్పించారు. దేశ పరిపాలన మొత్తం రాజ్యాంగబద్ధంగా సాగుతుందని వివరించారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఆనంతరం ఆయా క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు మిఠాయిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శీలా, మాజీ సర్పంచ్ రాధా మహదేవ్, మాజీ కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్, మాజీ ఉపసర్పంచ్ సురేష్ కుమార్, మల్లికార్జున స్వామి, అశోక్ గౌడ్, నర్సప్ప, యాకుబ్ అలీ, నాగరాజు తాత, ముక్కన్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
27 జనవరి 2026

## గౌతమి మోడల్ హైస్కూల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలం పెద్ద చింతకుంట శివారులో ఉన్న గౌతమ్ మోడల్ హైస్కూల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. గౌతమ్ మోడల్ స్కూల్ కస్పాండెంట్ జెండా పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం దేశభక్తి గేయాలు పాడారు. గణతంత్ర దినోత్సవం పై ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యార్థులకు ఆట పోటీల్లో బహుమతులు గెలుచుకున్న వారికి అభినందించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి. అకాడమిక్ అడ్వైజర్ ముక్తార్. ప్రిన్సిపల్ రాధిక. ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మక్తల్ సూర్య న్యూస్ :** జనసేనపార్టీ రాష్ట్ర యువజన విభాగం సభ్యులు మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని జనసేనపార్టీ కార్యలయంలో జాతీయ పతాక ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం మనకంటూ ఒక సొంత పాలన వ్యవస్థ చట్టం లేదు అందుకే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అధ్యక్షతన మన దేశానికి రాజ్యాంగశీ రూపొందిచడం జరిగింది. ఇది కేవలం ఒక పుస్తకం కాదు ఇది కోట్లాది మంది కి కుల మత భేదాలు లేకుండా స్వేచ్ఛ సమానత్వం సామాజిక న్యాయం హక్కులును కల్పించిన గొప్ప రాజ్యాంగం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం ఒక్కటే కాదు ప్రతి పౌరిడు హక్కులను సమానత్వాన్ని కాపాడుకొని హక్కులను పొందాల్సిన బాధ్యత మన అందరిపైన ఎంతైనా ఉంది అన్నారు. ఈ కార్యక్రమం లో రామన్ గౌడ్ బాల్రెడ్డి శివ భీమేష్ పరిశురాం ఉమేష్ ఉప్పరపల్లి నరసింహా గణేశ్ శివ ప్రవీణ్ సాయి నరేష్ గౌడ్ అనజనేయులు అఖిల్ గౌడ్ వినోద్ గౌడ్ కిరణ్ వీరేష్ రవి తదితరులు పాల్గొన్నారు.

## పేటకలెక్టరేట్‌లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నారాయణ పేట టౌన్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ జెండాకు అందరూ వందనం చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థినిలకు పరీక్షా ప్యాడ్స్, పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రామచందర్ నాయక్, ఏవో శ్రీధర్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వత్తు గుండ్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలంలోని వత్తు గుండ్ల గ్రామంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి అనంతరం సర్పంచ్ ఏం.వెంకటమ్మ హన్మంతు ముదిరాజ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత పంచాయతీ కార్యదర్శి హన్మంతు నాయక్ తో పాటు గ్రామ వార్డు మెంబర్లు యువకులు గ్రామస్తులు పంచాయతీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మక్తల్ సూర్య న్యూస్ :** మండల పరిధిలోని 39 గ్రామపంచాయతీలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రముఖుల వేషధారణలో నిర్వహించిన ప్రభాత్ బేరి ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి వాకిటి శ్రీహరి, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రమేష్, వ్యవసాయ కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి జండా ఎగరవేశారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జెండాలు ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయా పార్టీల నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**కృష్ణ సూర్య న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై నవీద్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి, మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయలు ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆనంతరం ముడుమాల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఢీ. శేఖర్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ఉప సర్పంచ్ తనయుడు జి.వెంకటేష్ పాఠశాల సిబ్బంది కొత్త బట్టలు బహుకరించారు. పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై జనార్ధనరెడ్డి,సర్పంచ్ కే బాలరాజు, చైర్మన్ జయమ్మ, ఉప సర్పంచ్ జి. రంగమ్మ, వార్డ్ సభ్యులు తాయప్పగౌడ్, ఆంజనేయులు, చెన్నయ్య, వెంకటప్ప, మారెప్ప,బస్వరాజు,రాజకీయ పార్టీ నాయకులు దండు రాఘవేంద్ర, వాకిటి భీమ శంకర్, కాద్ర తమ్మప్ప, గడుగు వెంకటేష్, బస్వరాజు, గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, యువకులు,మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం,సిబ్బంది పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



**లింగాల, సూర్య న్యూస్:** భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం లింగాల మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన లింగాలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తెల్లవారుజామునే ప్రభాత భేరిని నిర్వహించారు. భరతమాత, స్వాతంత్ర సమరయోధులు, సైనికులు, రైతుల వేషాధారణలో బాల బాలికల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వెంకటేష్ గౌడ్ జాతీయ జెండాను ఎగర ఎగురవేయడంతో ప్రారంభమైన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, వసతి గృహాలలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ వెంకటయ్య,తాసిల్దార్ వెంకటేష్, ఎంపీడీవో చంద్రశేఖర్,ఎస్సై వెంకటేష్ గౌడ్, ఎంఈఓ బషీర్ అహ్మద్, ట్రాన్స్కో ఏ ఈ అప్పలనాయుడు, ఏవో అనిల్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, మినీ గురుకులం హెచ్ఎం భాగ్యలక్ష్మి, కేజీబీవీ ఎస్ఓ శారద, ఏపిఎం విజయలక్ష్మి, వార్డుస్లు బాలస్వామి, శివయ్య, కృష్ణ, మంగమ్మ, ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు నలగొండ శ్రీను, అంబేద్కర్ సంఘం నాయకులు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కోడేరు, సూర్యన్యూస్ :** మండల పరిధిలోని గ్లోబల్ అక్షరాభ్యాస్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఐపీఎస్, ఇండియన్ సోల్జర్స్, భరతమాతలు, తెలంగాణ తల్లులు, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, రక్షిత్ రావ్ పూలే మరియు సావిత్రిబాయి పూలే వివిధ రకాలైన దేశ నాయకుల గెటప్పులతో గ్లోబల్ అక్షరాభ్యాస్ స్కూల్ దద్దరిల్లింది. పాఠశాల ప్రిన్సిపల్ కరుణాకర్ పతాక ఆవిష్కరణ చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు, మరియు దేశ నాయకుల వేష ధారణ లో ఉన్న విద్యార్థులకు పాఠశాల చైర్మన్ కొయ్యల శ్రీనివాస్ లు అడ్వకేట్, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఉప్పునుంతలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలం కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాల వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించగా, విద్యార్థులచే పుర వీధుల గుండా ప్రభాత భేరి నిర్వహించారు. మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్వో అద్దంకి సునీత, ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వరుణ్ తేజ, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై వెంకట్ రెడ్డి, రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్, ఇందిరా క్రాంతి పథకం (ఐకెపి) కార్యాలయం వద్ద ఏపీఎం బాలచంద్రయ్య, విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈఓ చంద్రశేఖర్,మండల కేంద్రంలోని డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అధ్యక్షుడు పాత్కుల కుర్మయ్య, వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు వద్ద సీఈఓ రవీందర్ రావు, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చింతగళ్ల శ్రీనివాసులు, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద డాక్టర్ స్వప్న జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. రాజ్యాంగం మనకు అందించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని, రాజ్యాంగ నియమాలను నిబద్ధతతో పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక



**కోడేరు, సూర్యన్యూస్ :** బ్లూమింగ్ బడ్స్ పాఠశాల కోడేరులో 77వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. జాతీయ నాయకుల వేషధారణలో ప్రభాతభేరి నిర్వహించారు. మరియు జెండా ఆవిష్కరణ తర్వాత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పి. సురేష్, ఎండి రఫీ , ఎం. నాగరాజు, బి రామకృష్ణ ఉపాధ్యాయ బృందం భార్గవి, శిరీష, శివమ్మ, స్వప్న ,రాహిన్,సుజాత, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకుగాను సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ కు పురస్కారం



**లింగాల, సూర్య న్యూస్:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న లింగాల మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ కు ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందుకున్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి పురస్కారాన్ని అందుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేస్తూ ప్రభుత్వ లక్ష్యం సిద్ధించే విధంగా ఉత్తమ సేవలందిస్తూ అంకితభావంతో పనిచేయడం వల్లనే ఈ గుర్తింపు లభించదని చంద్రశేఖర్ హర్షం వ్యక్తం చేశారు. సమిష్టి కృషి వల్లనే ఈ గుర్తింపు వచ్చిందని, ఈ పురస్కారం లభించడం తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు మరిన్ని సేవలందించడానికి దోహదపడుతుందని, ప్రమాణాలకు అనుకూలంగా పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యసాధనకు కృషి చేస్తానని అన్నారు.

సూర్య
www.suryaa.com



## భారత రాజ్యాంగంపై అవగాహన పెంచడానికి రాజ్యాంగ ప్రతులు అందజేత



**లింగాల, సూర్య న్యూస్ :** భారత రాజ్యాంగ ప్రాముఖ్యతపై ప్రజలందరికీ సరైన అవగాహన ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అప్పుడే రాజ్యాంగం యొక్క లక్ష్యం నెరవేరుతుందని రాయవరం సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని రాయవరం గ్రామ సచివాలయంలో సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. వార్డు సభ్యులు పాత్లావత్ శంకర్, యువకులు శివ నందన్ సైదులు రాజు నాయక్ లు భారత రాజ్యాంగ ప్రతులను సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్, ఉప సర్పంచ్ జ్యోతిలకు అందజేశారు. భారత రాజ్యాన్ని గౌరవించే విధంగా అందరూ నడుచుకోవాలని సూచించారు. విద్యార్థులు యువకులు అదేవిధంగా ప్రతి ఒక్కరు రాజ్యాంగం పుస్తకాన్ని చదవడం వల్ల రాజ్యాంగ లక్ష్యం తెలుసుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తోడ్పాటు అందిస్తానని భరోసా కల్పించారు. సర్పంచ్ పబ్బతి శ్రీను యాదవ్, ఉప సర్పంచ్ జ్యోతిలకు పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన సర్పంచ్ సంపత్



**కోయిలకొండ సూర్య న్యూస్ :** గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా సోషల్ స్టడీస్ ఫోరం తరపున మండల స్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ పరీక్షలో కోయిల కొండ మండలం లో మొదటి స్థానంలో నిలిచిన యూ పి ఎస్ అంకిల్ల విద్యార్థులు గణేష్ , రాఘవేందర్ అంకిళ్లా సర్పంచ్ సంపత్ అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ఆటపోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థుల కు బహుమతులుకు 5000 రూపాయలు అందించడం జరిగింది అని తెలిపారు.అదేవిధంగా విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు తీసుకురావాలని తెలియజేశారు. విద్యార్థులు చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని సూచించారు. అంతకుముందు గ్రామపంచాయతీలో జాతీయ జెండాను సర్పంచ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో, ఉప సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సాందీప పాఠశాల విద్యార్థులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం సోమవారము చిన్నచింతకుంట సాందీప పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో చూపరులను ఆకట్టుకున్నారు వేషధారణ వేసిన చిన్నారులలో భరతమాతగా గౌతమి తెలుగు తల్లిగా భవ్యశ్రీ లక్ష్మీబాయి గా లావణ్య మహాత్మా గాంధీ గా జయశంకర్ యాదవ్ అల్లూరి సీతారామరాజు గా శ్రీమంత్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గా దినేష్ సుభాష్ చంద్రబోస్ గా జాశ్వంత్ నెహ్రూగా శ్రీజన్ భగత్ సింగ్ గా వర్షిత్ వివేకానంద గా హర్ష మరియు మదర్ థెరిస్సా గా నయోమి తమ తమ పాత్రలతో గ్రామ పురవీధులలో తిరుగుతూ గ్రామస్తులను ఆకర్షించారు. జాతీయ నాయకుల వేషధారణ వేసిన విద్యార్థులకు మండల విద్యాధికారి పి మురళీకృష్ణ , ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి బహుమతులు అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో కరస్పాండెంట్ కాంతయ్య ప్రిన్సిపల్ కృష్ణయ్య ఉపాధ్యాయులు సుధాకర్ నవీన్ ,రేవతి, కవిత,రాగిణి ఫాతిమా, శ్రీలత, సునీత మేఘన, ఫాతిమా, మసుధ, మహేజబిన్, సమ్రిన్, గౌరీ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 77 వ గణతంత్ర దినోత్సవాలు

**మహమ్మదాబాద్,మేజర్ న్యూస్ :** మండలంలోని గాధిర్యాల్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య 77వ గణతంత్ర దినోత్సవాలు కాలిని వాసులతో అంబేద్కర్ సంఘం సభ్యులతో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి మువ్వన్నెల జాతీయ జెండాను ఎగరవేశారు.



కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ మహేశ్వర్.ఉపాధ్యాయుడు రాములు, వెంకటేష్, గోపాల్ రెడ్డి, ఇ ఆంజనేయులు, జి అనంతయ్య, చిన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి, బి కృష్ణయ్య,పంచాయతీ కార్యదర్శి హాజీ,గ్రామస్తులు యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎస్సై జి శైలజ



**చిన్నచింతకుంట సూర్య న్యూస్ :** కౌకుంట్ల మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ సెంట్రల్ జోన్ షీ టీం గా విధులు నిర్వహిస్తున్న ఎస్సై జి శైలజ కుటుంబ సభ్యులు జి. సంజన్న జి. సత్యన్న చేతుల మీదుగా బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఎస్సై శైలజ మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని గ్రామానికి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ గడ్డ తండాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కోయిలకొండ సూర్య న్యూస్:** కోయిలకొండ మండలం హనుమాన్ గడ్డ తండా గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ విస్లావత్ మాణిక్యమ్మ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ విస్లావత్ మాణిక్యమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు మాజీ ఎంపిటిసి మహేందర్ నాయక్ గ్రామ పెద్దలు హాజరై జాతీయ పండుగలైన స్వాతంత్ర దినోత్సవం గురించి, గణతంత్ర దినోత్సవం గురించి ఉపన్యాసించారు. అదేవిధంగా స్వతంత్ర సమరయోధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వి రాజు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు హాజరయ్యారు.

## వివేకానంద హై స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**చిన్నంబావి సూర్య మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలకేంద్రం లోని వివేకానంద పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వివేకానంద హై స్కూల్ తో పాటు మండల కేంద్రం లోని ప్రధాన చౌరస్తా లో జరిగిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లింగస్వామి ఆన్సి మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం,జరుపుకుంటున్నాము అని పేర్కొన్నారు. రాజ్యాంగం ఇచ్చిన విలువలో స్వేచ్ఛ సమానత్వం న్యాయం సోదర భావం జీవితంలో అందరూ పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం అడ్వైజర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు.భారతదేశం ఒక సర్వసత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ భారతదేశం పేరుగాంచినదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లింగస్వామి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు బహుకరించిన సయ్యద్ జహంగీర్



**రేవల్లి సూర్య న్యూస్ :** కేశంపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామానికి చెందిన యాంటీ కరప్షన్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఆల్ డిస్టిక్ చైర్మన్ విజిలెన్స్ అండ్ క్రైమ్ సెల్ హైదరాబాద్ తెలంగాణ చైర్మన్ సయ్యద్ జహంగీర్ పాల్గొనడం జరిగింది ,ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ కేశంపేట గ్రామ ప్రజలలు, పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థినిలకు తాను ఎల్లప్పుడూ అనుబాటులో ఉంటానని, ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సరే తనను సంప్రదించ వచ్చు అని, వారి సమస్యలను పరిష్కారం అయ్యేవిధంగా సహకరిస్తాన్నానరు. అదేవిధంగా స్కూల్ లో చదువుతున్నటువంటి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, విద్య సామాగ్రి, క్రీడాలకు సంబందించిన వస్తువులు, ఇతర సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా జహంగీర్ ను గ్రామస్తులు సన్మానం చేశారు.

## త్రివర్ణ అలంకరణలో దర్శనమిచ్చిన శివుడు



**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ చెన్నకేశ్వర స్వామి దేవాలయంలో నాగరాజు గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో గంధం, భస్మం, అరటి ఆకులతో జాతీయ జెండా అలంకరణతో అద్భుతంగా శివ స్వాముల సౌజన్యంతో ఉదయాన్నే అభిషేకాలతో శివలింగానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజా కార్యక్రమాలు అనంతరం త్రివర్ణ పతాకం జెండా రంగులను అలంకరించారు. శివ దీక్షలు లో భాగంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కంచిరావుపల్లి గ్రామానికి చెందిన శివ స్వాములందరి సౌజన్యంతో జాతీయ త్రివర్ణ పతాకం అలంకరణ చేసినట్లు గురు స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో బాల గౌడ్ స్వామి, భరత్ గౌడ్ స్వామి, శేఖర్ స్వామి, శివ స్వాములు ,గురు స్వాములు పాల్గొన్నారు.

## మండలంలో రెపరెపలాడిన త్రివర్ణ పథకం.



**శ్రీరంగాపూర్ సూర్య న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని గ్రామాలలోనీ ప్రభుత్వ కార్యాలయాలలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల చిన్నారులు వారి నృత్యాలతో ప్రేక్షకులను అలరింపజేశారు. మండల నూతన సర్పంచ్ మద్దిలేటి చిన్నారులచే దేశభక్తి పాటలతో ర్యాలీ నిర్వహించి సుభాష్ చౌరస్తా నందు త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. మండల పోలీస్ స్టేషన్లో ఎస్సై హిమబిందు జెండాని ఆవిష్కరించగా తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఆర్ రాజు ఎంపిడిఓ కార్యాలయంలో నారాయణ జాతీయ జెండాని ఆవిష్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది మహనీయులు ప్రాణ త్యాగాలు చేస్తే గాని భారతదేశానికి స్వాతంత్రం రాలేదని వారి ఆశీస్సులతోనే మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని తెలియజేశారు. ప్రతి ఒక్కరు దేశం పట్ల గౌరవాన్ని చూపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండల సర్పంచ్ మద్దిలేటి, వార్డు సభ్యులు, రాజకీయవేత్తలు, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## వైభవం గా 77వ గణతంత్ర దినోత్సవం



**రేవల్లి సూర్య న్యూస్ :** రేవల్లి మండలంలో భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని గ్రామాలలో అన్ని గ్రామపంచాయతీ కార్యలయాలు, పాఠశాలలో, మండల కేంద్రం లోని అన్నీ ప్రభుత్వ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని అధికారులు ఎగురవేశారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ లక్ష్మి దేవి పోలీస్ స్టేషన్ దగ్గర ఎస్సై రజిత జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.నాగపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్దా గ్రామ సర్పంచ్ లోడే అంజలమ్మా గ్రామపంచాయతీ సిబ్బంది,పంచాయతీ కార్యవర్గం, గ్రామస్తుల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేశారు. గౌరీదేవిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ వద్దా సర్పంచ్ సింగిరెడ్డి సురేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురావేశారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
27 జనవరి 2026

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు బహూకరించిన కర్ణిక శ్రీశైలం



**రేవల్లి సూర్యన్యూస్:** నాగపూర్గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రైమరి పాఠశాలలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు(బూత్ అధ్యక్షుడు) కర్ణిక శ్రీశైలం తన స్వంత నిధులతో స్కూల్ లో చదువుతున్నటువంటి విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, విద్య సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తోపాటు బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మాచర్ల అజేయ్ గౌడ్, వార్డ్ మెంబర్ నాగం చతుర్వేదా రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నరహరి పాల్గొని విద్యార్థుల కి బహుమానలు ప్రదానం చేశారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**శ్రీరంగాపురం సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో సోమవారం నాడు ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీలో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బాలరాజు, గౌరవ అధ్యక్షుడిగా రంగస్వామి నాయుడు, ఉపాధ్యక్షులుగా శివసాగర్, ప్రధాన కార్యదర్శిగా నారాయణ, కోశాధికారిగా నరేష్ గౌడ్, ప్రచార కార్యదర్శిగా శరత్ కుమార్, కార్యవర్గ సభ్యులు ఏ హరీష్ గౌడ్, శ్రీనివాసులు, నరేష్ ,భాష , మదిలేటి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ శ్రీరంగాపురం మండలంలో విలేకరుల ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య ప్రెస్ క్లబ్ నూతన భవనం ఏర్పాటుకు కృషి చేస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు రవీందర్ గౌడ్, వేణుగోపాల్, వెంకటేష్ గౌడ్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సంఘం జిల్లా కమిటీలో పెద్దకొత్తపల్లి, చిన్నకొత్తపల్లి సర్పంచ్‌లకు కీలక బాధ్యతలు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సర్పంచ్?ల సంఘం సమావేశంలో జిల్లా కమిటీ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పెద్దకొత్తపల్లి గ్రామ సర్పంచ్ బెట్టరి రేణుక నాగరాజు జిల్లా ఉపాధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే చిన్నకొత్తపల్లి గ్రామ సర్పంచ్ తోకల రాజేశ్వరి విష్ణువర్ధన్ యాదవ్ జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్?లను సర్పంచ్?ల సంఘం జిల్లా అధ్యక్షులు శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్?ల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.సర్పంచ్?ల సంఘం జిల్లా ఎన్నికల్లో మండలానికి చెందిన ఇద్దరు సర్పంచ్?లకు కీలక బాధ్యతలు దక్కడంతో మండల భారత రాష్ట్ర సమితి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నకొత్తపల్లి గ్రామంలో కార్యకర్తలు సంబరాలు జరుపుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న తాహాశీల్దార్ రాజా గణేష్



**కోయిల్‌కొండ సూర్యన్యూస్:** జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగిందని తాహాశీల్దార్ రాజ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ లిస్టులో ఓటర్ సవరణ, ఓటరు నమోదు విజయవంతంగా చేసినందుకు అవార్డు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా నారాయణపేట జిల్లా కలెక్టర్ కు తాహా శీల్దార్ రాజ గణేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

## రైతుల ప్రయోజనమే లక్ష్యం. - మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** రైతుల ప్రయోజనమే లక్ష్యమని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ళ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ అన్నారు. సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జాతీయ పతాకం ఆవిష్కరించి వందనం చేశారు. అనంతరం చాట కూలీలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ మాట్లాడారు. మార్కెట్ లో రైతులకు అన్ని రకాల వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మార్కెట్ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు చెప్పారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి క్వింటాల్ కు రూ. 2410 మద్దతు ధర చెల్లించి రెండు లక్షల టన్నుల మొక్కజొన్న దాన్యం కొనుగోలు చేసినట్లు చెప్పారు. దళారి వ్యవస్థ నిర్మూలనకు కృషి చేస్తున్నామని అన్నారు. అకాల వర్షాలకు పత్తి పంట భారీగా నష్టపోవడం జరిగిందని, ఎమ్మెల్యే నారాయణరెడ్డి సహకారంతో సిసిఐ అధికారులతో మాట్లాడి పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు బాసటగా నిలిచామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ చెల్లిస్తూ రైతులకు ఆర్థిక తోడుబాటు అందిస్తుందని చైర్మన్ పేర్కొన్నారు. ఏది ఏమైనా రైతుల ప్రయోజనాలు కాపాడటమే తమ లక్ష్యమని చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం మార్కెట్ లో వేరుశనగ ధాన్యం క్వింటా ధర: 12 వేలు పైచిలుకు ఉన్నదని చెప్పారు. అచ్చంపేట మార్కెట్ లో ఉన్న ధర కంటే కల్వకుర్తి మార్కెట్ లో వేరుశనగకు అధిక ధర ఉన్నదని తెలిపారు. గత పాలకులు రైతుల అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి శివరాజ్, సూపర్వైజర్ శ్రీధర్, రంగాపూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుడుముల సురేందర్ రెడ్డి, డైరెక్టర్లు గోపిరెడ్డి రాంరెడ్డి, పసుల రామకాంత్ రెడ్డి, పాలెపు కొండల్, చెర్క రాజశేఖర్, షేఖ్ ముస్తఫా, సయ్యద్ హస్నొద్దీన్, వ్యాపారస్తులు, కమిషన్ ఏజెంట్లు, కార్యాలయ సిబ్బంది, రైతులు, తదితరులు ఉన్నారు.

## పేద ప్రజలకు అండగా మోడీ ప్రభుత్వం




**ఇటిక్యాల సూర్య న్యూస్:** బిజెపి పార్టీ ఎరవల్లి మండల అధ్యక్షులు జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమంలో కేంద్రలో నరేంద్ర మోడీ ప్రభుత్వం లో ఉజ్వల యోజన పథకం కింద పది కోట్ల మంది మహిళలకు పైగా ఉచిత సిలిండర్ ఇవ్వడం జరిగింది. ఇ నెలల దాదాపుగా ఉజ్వల యోజన స్కీం ప్రారంభించి సిలిండర్లు ఇవ్వడం జరుగుతుంది ఎవరైతే పేద మహిళా లు ఉన్నారో కొత్తగా రేషన్ కార్డు వచ్చినవారు ఈ స్కీము వినియోగించుకొని సిలిండర్ పొందగలరు. మహిళలు ఎవరు కూడా ఇబ్బంది పడకూడదు కట్టెలు పొయ్యి వాడి కళ్ళు పోకుండా మహిళలు ఇబ్బందులు పడుతున్నారని కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత 2019 సంవత్సరం నుండి ఈ స్కీమును తీసుకురావడం జరిగింది. పేద ప్రజల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎప్పుడు కూడా వారికి తోడుగా ఉండి అనేక పథకాలను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరుగుతుంది ప్రజలు అందరు కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి. ఎర్రవల్లి మండలం వేముల గ్రామం మరియు పుటాందొడ్డీ గ్రామం మహిళా లకు సిలిండర్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కురువ చిన్నయ్య జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విద్యానందించాలి - తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ




**పాలమూరు సూర్యన్యూస్:** లౌకిక ప్రజాసామిక శాస్త్రీయ విద్యను అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ప్రతినిధులు అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ప్రభుత్వ మాడల్ బేసిక్ ఉన్నత పాఠశాల మహబూబ్‌నగర్‌లో తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ సమావేశంలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్, డీటీఎఫ్,పిడిఎస్ యు,పివై ఎల్, పాలమూరు అధ్యయన వేదిక సంఘాల ప్రతినిధులు మహమూద్, రవీంద్ర గౌడ్ అధ్యక్షత వహించగా విద్యా పరిరక్షణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఎన్ కిష్టప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం 2020లో లౌకిక, ప్రజాస్వామిక,శాస్త్రీయ, ప్రజాతంత్ర విలువలు కొరవడినాయని ఆందోళన వ్యక్తం చేశారు. శాస్త్రీయ,చారిత్రక అంశాలను తొలగిస్తున్నారని ఇతిహాసాలను విశ్వాసాలకు సంబంధించిన అంశాలను చేర్చుతున్నారని ఆరోపించారు. నూతన విద్యా విధానం ద్వారా సామాజిక పురోగమనానికి తూట్లు పొడుస్తుందని విమర్శించారు. విద్యార్థులసంఖ్యా ప్రాతిపదిక పై ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయడం, మూసివేయడం, నిలిపివేయాలని,విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణను నిరోధించాలని, తరగతికి ఒకగది తరగతికిఒక ఉపాధ్యాయుని కేటాయించాలని, పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యాలయాల వరకు నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వికసిత్ భారత్ శిక్ష అధిష్టానం 2025 బిల్లును నిలిపివేయాలని యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ అఖిల భారత సాంకేతిక విద్యా మండలి అఖిల భారత ఉపాధ్యాయ విద్యా మండలి స్వతంత్ర సంస్థలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అందరికీ ఉచిత నిర్బంధ సమాన విద్య సమాన ఉపాధి అవకాశాలను నెరవేర్చాలని దీని కొరకు కేంద్రంలో విద్యకు ఆరు శాతం బడ్జెట్టు, రాష్ట్రంలో విద్య 25శాతం బడ్జెట్లో కేటాయించాలని ప్రభుత్వ విద్యారంగాన్ని పాఠశాలలను కళాశాలలను యూనివర్సిటీలను బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ ఎం రాఘవాచారి, డీటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రవీందర్ గౌడ్, ప్రభాకర్,టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శ నవీన్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సీతారాం ,మారుతి,పీవైఎల్ అధ్యక్షులు నరసింహ,టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్,ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు యువజనలు, సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అనుచిత ఆరోపణలు

### - మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యాఖ్యలపై ఉప్పునుంతల కాంగ్రెస్ మండిపాటు



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** డాక్టర్ ఎమ్మెల్యే వంశీకృష్ణపై మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఉప్పునుంతల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను ప్రశంసించలేకనే అభివృద్ధిపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, ఉప్పునుంతల సర్పంచ్ చింతగల శ్రీనివాసులు మాట్లాడుతూ 2023 సంవత్సరంలోనే అచ్చంపేట ప్రజలు గువ్వల బాలరాజుకు రాజకీయంగా స్వస్తి పలికారని గుర్తు చేశారు. గెలిచిన పది సంవత్సరాల కాలంలో తాను ఎలా గెలిచాడో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గతంలో అచ్చంపేటకు వచ్చినప్పుడు గువ్వల బాలరాజు ఆస్తుల విలువ ఎంత, నేడు ఎమ్మెల్యే అయిన తరువాత ఆస్తుల విలువ ఎంత అనే విషయాన్ని ప్రజలే గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలోని పురాతన ఆలయాల తవ్వకాల వ్యవహారంలో లబ్ధి పొందిన చరిత్ర ఉన్న వ్యక్తి నేడు నీతులు చెప్పడం హాస్యాస్పదమని విమర్శించారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలో ప్రజా ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం తగదని అన్నారు. డాక్టర్ వంశీకృష్ణకి గతంలోనే అనేక రాజకీయ ఆఫర్లు వచ్చినప్పటికీ, ప్రజలే ముఖ్యమని భావించి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ ప్రజలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. ఇకపై అసత్య ఆరోపణలు చేస్తే తగిన విధంగా స్పందిస్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టా అనంత రెడ్డి, బొల్లె లక్ష్మయ్య, కొత్త అచ్యుతా రెడ్డి, శేఖర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడమ్ భాస్కర్, యువజన నాయకులు శేఖర్ గౌడ్, కొండలు, బొల్లె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో వెలుగు నింపడమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల, సూర్యన్యూస్:** సంక్షేమఅభివృద్ధి పథకాల అమలుపరచుతూ నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపడమే కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యమని అచ్చంపేట శాసనసభలు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.సోమవారం రాంపూర్, వల్లభాపూర్ గ్రామాలకు నూతన 11కే.వీ విద్యుత్ లైన్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ. 77వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మన దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావులను స్మరించుకుంటూ, రాజ్యాంగం కల్పించిన హక్కులతో మనం ఈరోజు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. దీర్ఘకాలికంగా ఉన్న విద్యుత్ సమస్యను పరిష్కరిస్తూ చీకటిని తరిమి వెలుగులు నింపె ఈ శుభదినాన తెలకపల్లి మండలం గోలగుండం నుండి రాంపూర్ మరియు వల్లభాపూర్ గ్రామాలకు కొత్తగా ఏర్పాటు చేసిన 11 కె వి విద్యుత్ లైన్?ను ప్రారంభించుకోవడం వ్యక్తిగతంగా తనకు ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. గతంలో ఉన్న లో వోల్టేజ్ సమస్యలకు నేటితో చెక్ పడుతుందన్నారు. ఈ ప్రాంతపు రైతన్నలకు సాగునీటి పంపుల వద్ద వోల్టేజ్ ఇబ్బందులు లేకుండా నాణ్యమైన కరెంట్ అందుతుందన్నారు.గ్రామాల్లోని ఇళ్లకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా వల్ల విద్యార్థుల చదువులకు, నిత్యవసర పనులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.

# నాగులకుంట పునర్జీవ పనులకు శంకుస్థాపన

## : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**పెబ్బేరు సూర్యన్యూస్:** పెబ్బేరు మున్సిపాలిటీ 11వ వార్డులో గల నాగులకుంటలో అమృత్ స్కీం 2.0 ద్వారా 3 కోట్ల 14 లక్షల 60 వేల రూపాయలతో చేపట్టిన పునర్జీవ పనులకు సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. శంకుస్థాపన చేశారు.దినదిన అభివృద్ధి చెందుతున్న పెబ్బేరు పట్టణంలోని మురికి ఈ కుంటలోకి నీరు చేరి కుంట పూర్తిగా కలుషితమైంది .ఈ క్రమంలో కుంట నీటిని శుద్ధి చేసి కుంట పునర్జీవనం కవ్వడానికి అమృత్ స్కీం 2.0 ద్వారా పనులు చేపట్టారు..వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని నాణ్యవంతంగా చేపట్టాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు రంజిత్, దయాకర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి. తోమలపల్లి సర్పంచ్ అశోక్ కుమార్ రామన్ గౌడ్, వెంకటేశ్వర్,సురేందర్ గౌడ్, యూత్ అధ్యక్షుడు శివకుమార్, రాజేష్, పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే బండ్ల:



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు సోమవారం గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలోని మేకసోంపల్లి గ్రామానికి సంబంధించిన ఇందిరమ్మ ఇళు మంజూరు అయిన వారికి అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా 6మందికి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, సర్పంచ్ జయరాములు, ఉపసర్పంచ్ శివ, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - అభివృద్ధి, సంక్షేమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ముందంజ

## - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్?లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, స్థానిక శాసనసభ్యులు కూచికుళ్ల డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రసంగిస్తూ, నాగర్?కర్నూల్ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందంజలో ఉందని తెలిపారు. ఈ అభివృద్ధిని మరింత వేగవంతం చేయాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం ఎంతో అవసరమని అన్నారు. గత ఒక సంవత్సరం కాలంలో జిల్లా వ్యాప్తంగా అమలు చేసిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిని కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల ద్వారా జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతోందని తెలిపారు. రైతు భరోసా పథకం కింద 3.07 లక్షల రైతులకు రూ.415 కోట్లు, రైతు రుణమాఫీ కింద 1.09 లక్షల రైతులకు రూ.920 కోట్లకుపైగా మంజూరు చేసినట్లు వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా 11,900 కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసి, ఇప్పటికే వేలాది ఇళ్ల నిర్మాణం పురోగతిలో ఉందన్నారు.



మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి ద్వారా 1.13 లక్షల కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లులు అందిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య రంగంలో రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచి 33 వేల మందికి పైగా లబ్ధి చేకూరిందని, జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల మంజూరు కావడం గర్వకారణమన్నారు. విద్య రంగంలో పాఠశాలల అభివృద్ధి, ఉచిత పుస్తకాలు, యూనిఫాంలు, కొత్త ఇంటర్మీడియట్ తరగతులు ప్రారంభించినట్లు చెప్పారు. నీటి పారుదల, మత్స్య, పశుసంవర్ధక, మహిళా సంఘాలు, ఉపాధి హామీ, వన సంరక్షణ వంటి అన్ని రంగాల్లో జిల్లా గణనీయ పురోగతి సాధించిందని తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తిని ప్రతిబింబించే నృత్యాలు, గీతాలు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపాయి. జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీస్ యంత్రాంగం, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.







# స్వచ్ఛమైన నీరు తాగండి రోగాలకు దూరంగా కండి

## - జిలుగుపల్లి సర్పంచ్ రవీందర్ నాయక్



**లింగాల సూర్య న్యూస్:** స్వచ్ఛమైన నీరు త్రాగడం వల్ల రోగాలకు దూరం చేయవచ్చునని జిలుగుపల్లి సర్పంచ్ కాట్రావత్ రవీందర్ నాయక్ అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం లో భాగంగా జీలుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మంచినీరు అందించాలని సదుద్దేశంతో 15 వేల ప్యూరిఫైయర్ వాటర్, పైప్లైన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు లేనిదే జీవకోటి మనుగడ లేదని అన్నారు. అపరిశుభ్రమైన నీటిని తాగడం వల్ల ప్రమాదకరమని అన్నారు. స్వచ్ఛమైన సురక్షితమైన నీరు తాగడం వల్ల మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్యూరిఫైయర్ వాటర్ ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులకు మంచి ఆరోగ్యం అందించాలని లక్ష్యంతో సామాజిక బాధ్యతతో పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందించడం జరిగింది అన్నారు. మంచినీరే మంచి ఆరో గ్యాన్ని అందిస్తుందని విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగప రుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి నరసింహ, ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి, ఉపాధ్యాయురాలు లలిత తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇందిరమ్మ చీరల పంపిణీ



**మక్తల్ సూర్య న్యూస్ :** మక్తల్ మున్సిపాలిటీలో ఇందిరమ్మ చీరల పంపిణీ జోరుగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా 16 వార్డులకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు కమిషనర్ శ్రీరాములుతో పాటు అధికారులు, మహిళా సంఘాల సిబ్బంది, మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. గతంలో బతుకమ్మ చీరల పేరిట నాసిరకమైన చీరలు పంపిణీ చేశారని, వాటిని పంటలు కాపాడుకునేందుకు రైతులు ఉపయోగించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి.. మహిళలకు అత్యంత నాణ్యమైన చీరలు అందించాలనే సంకల్పంతో ఇందిరమ్మ చీరలను పూర్తి నాణ్యతతో అందిస్తున్నారని తెలిపారు. మహిళా సంఘాలకు అన్ని రకాల రాయితీలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్

వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట టౌన్, అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757